www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

akshithanews | akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 175 | మంగళవారం 20, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00







# మూసీ అభివృద్ధికి ప్రణాళికలు



- చారిత్రక కట్టడాలను కలుపుతూ ఉండేలా మూసీ అభివృద్ధి
- మూసీ క్లీనింగ్ ప్రక్రియను పూర్తి చేయాలి
- మూసీ అభివృద్ధిపై సీఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మూసీ నది పరీవాహక ప్రాంతం అభివృద్ధిపై నానక్‌రామ్‌గూడ హెచ్ఎండీఏ కార్యాలయంలో అధికారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. మూసీ రివర్ బౌండ రీస్ లొకేషన్ స్కెచ్‌తో పాటు పలు వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. మూసీ అభివృద్ధిపై వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు కసరత్తు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఇందుకు ముందుగా మూసీ క్లీనింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నగరంలోని చారిత్రక కట్టడాలను కలుపుతూ ఉండేలా మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్న చెప్పారు. అధికారులకు పని విభజన చేసి మూసీ నదీ పరివాహక అభివృద్ధికి చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.

## ఢిల్లీకి బయలుదేరిన సీఎం రేవంత్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డి బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరారు. ఆయన వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు ఉన్నారు. ఢిల్లీలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాలతో భేటీఅ కానున్నారు. అలాగే అధికారం చేపట్టి రెండు నెలలు పూర్తి కావడంతో క్యాబి నెట్ విస్తరణ చర్చించనున్నట్లు సమాచారం.



## రాజరికాన్ని తలపించేలా గత బీఆర్ఎస్ పాలన: మహేష్ కుమార్ గౌడ్

వార్త 2లో



## శివాజీ చరిత్రను బీజేపీ వక్రీకరించింది.. సీపీఐ నారాయణ

వార్త 2లో



## కనీవినీ ఎరుగని రీతిలో మేడారం జాతర

తల్లుల దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం
జాతర నిర్వహణకు ప్రభుత్వం
110 కోట్లు మంజూరు.
తల్లుల దర్శనానికి 2 కోట్ల
భక్తులు రానున్నారు.
మహా జాతరకు 6 వేల ఆర్టీసి బస్సులు.
మీడియా సమావేశంలో మంత్రులు
పొంగులేటి, సీతక్క వెల్లడి.

2లో

# బీఆర్ఎస్ చచ్చిన పాము..



## బతికి బట్టకట్టే పరిస్థితుల్లో లేదు..

## బీజేపీ ఎంపీ లక్ష్మణ్

**ఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో తమ పార్టీకి పొత్తుండదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఒక చచ్చిన పాము అని.. బీఆర్ఎస్ ఇక మీదట బతికి బట్టకట్టే పరిస్థితుల్లో లేదన్నారు. తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాల్లోనూ పోటీ చేస్తామన్నారు. తమ పార్టీకి10 సీట్లు, 35శాతం ఓట్లు వస్తాయన్నారు. ఏపీలో పవన్ కల్యాణ్ తో పొత్తు ఉందన్నారు. టీడీపీతో పొత్తు విషయంలో అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. లోక్‌సభ ఎన్నికలు మహాభారత యుద్ధం లాంటివని లక్ష్మణ్ తెలిపారు. ఇండియా కూటమి ఒక కౌరవ సైన్యమని.. రాహుల్ గాంధీ భారత్ జోడో బదులుగా.. కాంగ్రెస్ జోడో చేపడితే బాగుంటుందని లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అవినీతి పట్ల ప్రజలు విసిగి పోయారన్నారు. కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించిందన్నారు. ఆరు గ్యారంటీల కోసం నిధులు ఎక్కడి నుంచి తెస్తారని లక్ష్మణ్ ప్రశ్నించారు.




## జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్‌లో రసాభాస

వార్త 2లో



# పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి సిద్ధం

విజయ సంకల్ప యాత్రగా నామకరణం

నేటి నుంచి బీజేపీ రథ యాత్రలు..

ప్రచార రథాలను ప్రారంభించిన కిషన్‌రెడ్డి

వార్త 2లో




## టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు

వార్త 2లో



## వెల్లంకికి విశిష్ట పేరునిచ్చిన విరలాచార్యులు.. గవర్నర్ తమిళి సై



వార్త 6లో

# కనీవినీ ఎరుగని రీతిలో మేడారం జాతర



## తల్లుల దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం

### జాతర నిర్వహణకు ప్రభుత్వం 110 కోట్లు మంజూరు.

### తల్లుల దర్శనానికి 2 కోట్ల భక్తులు రానున్నారు.

### మహా జాతరకు 6 వేల ఆర్టీసి బస్సులు.

### మీడియా సమావేశంలో మంత్రులు పొంగులేటి ,సీతక్క వెల్లడి.

**ములుగు, అక్షిత ప్రతినిధి :**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతర ఈ నెల 21 నుంచి 24 వరకు జరుగనున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను కనివిని ఎరుగని రీతిలో నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర రెవెన్యూ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క,కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల కొకసారి జరిగే సమ్మక్క సారలమ్మ మహా జాతరను అధ్భుతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 70 రోజుల క్రితం మార్పు కోసం,ప్రజల దీవెన తో సమ్మక్క,సారక్క తల్లుల దీవెనలతో తెలంగాణాలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందనీ అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో స్థానిక శాసనసభ్యులు సీతక్క ఆధ్వర్యంలో కానీ వినీ ఎరుగని రీతిలో జాతర జరుగుతుందనీ అన్నారు. ఇప్పటి వరకు దాదాపు 50 లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారనీ తెలిపారు.ఒక పక్క అసెంబ్లీ నడుస్తున్న భక్తుల సౌకర్యం కోసం సీతక్క నిత్యం జాతర పనులను పర్యవేక్షిస్తూ అన్ని ఏర్పాట్లు చేసిందనీ,ప్రభుత్వానికి ప్రజల పట్ల ,భక్తుల పట్ల ఎంతో చిత్త శుద్ధి ఉందో తెలుస్తుందన్నారు. గత ప్రభుత్వం మేడారం జాతరకు 75 కోట్లు కర్చుపెడితే ఈ ప్రభుత్వం నష్టాలలో ఉన్నా 110 కోట్లు మంజూరు చేసి జాతరను అద్భుతంగా నిర్వహిస్తున్నామని అన్నారు.అలాగేమహా జాతరకు 2 కోట్ల మంది భక్తులు జాతరకు తరలి రానున్నారనీ తెలిపారు.జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నీ ఏర్పాట్లు చేసిందనీ అన్నారు. గత ప్రభుత్వంలో జాతరకు 3వేల బస్సులు నడిపితే కాంగ్రెస్ ప్రభుత్వం లో 6వేల ఆర్టీసీ బస్సులను నడుపుతున్నమని అన్నారు.ఎన్నికల హామీలలో చెప్పిన విధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు.జీరో టిక్కెట్టుపై ఇప్పటి వరకు 17 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారనీ అన్నారు.జాతర నిర్వాహనకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 16 వేల మంది అధికారులు పనిచేస్తున్నారనీ తెలిపారు.పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపి 4వేల మంది పారిశుధ్య కార్మికులను నియమించామని, గతంలో మేడారం జాతరపై అనుభవం ఉన్న ఐదుగురు ఐఏఎస్ ,ఐపీఎస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామని తెలిపారు. జాతరకు అనుసంధానం అయ్యే సుమారు 270 కిలో మీటర్ల రోడ్లు నూతనంగా నిర్మించామని తెలిపారు.రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యం వచ్చిందనీ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ప్రభుత్వం చూస్తుందనీ అన్నారు.ప్రజల సౌకర్యార్థం మంచి నీరు, టాయ్ లెట్ లు వేల సంఖ్యలో ఏర్పాటు చేశామని, 4రోజులలో 2కోట్ల మంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉందనీ అన్నారు.భక్తులు అధికారులకు సహకరించి నిదానంగా దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకోవాలనీ సూచించారు.గత ప్రభుత్వం లో నష్టపోయిన ప్రజల కోరికలను రాబోయే 5 సంవత్సరాలలో సీంతో రేవంత్ రెడ్డి సహకారం తో నెరవేరాలని అమ్మవార్లను కోరుకుందామని అన్నారు.

## రాజరికాన్ని తలపించేలా గత బీఆర్ఎస్ పాలన: మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

రాజరికాన్ని తలపించేలా గత బీఆర్ఎస్ పాలన సాగిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సోమ వారం నాడు ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ 70 రోజుల పాలనపై ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ నియంతలా ప్రగతి భవన్ నుంచి పాలన సాగించారని.. నేడు అదే ప్రజా భవన్‌గా మారిందని తెలిపారు. గత ప్రభుత్వంలో అన్ని శాఖల్లో అవినీతి జరిగిందని అన్నారు . 70 రోజుల్లో మూడు శ్వేతపత్రాలు ఇచ్చామని అన్నారు. రూ. లక్ష 25 వేల కోట్లను గత కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరంపై వెచ్చించిందని తెలిపారు. ప్రజా సొమ్మును వారు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్‌లు ఆగమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కు చెదరలేదన్నారు. తాబేదార్లుగా ఉన్న వారికే కాంట్రాక్టులు ఇచ్చారని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని గులాబీ నేతలు మోసం చేశారని ధ్వజమెత్తారు.

## శివాజీ చరిత్రను బీజేపీ వక్రీకరించింది.. సీపీఐ నారాయణ

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంత్రి వేడుకలను బీజేపీ, సీపీఐ నేతలు పోటాపోటీగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల సందర్భంగా కమలం నేతలపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీపీఐ కార్యాలయంలో సోమవారం శివాజీ జయంతి వేడుకలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి నారాయణ, పలువురు సీపీఐ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. శివాజీని రాజకీయంగా బీజేపీ వాడుకుంటుందని మండిపడ్డారు. బీజేపీ రాజకీయం కోసం శివాజీని హిందూ మతోన్మాదిని చేసిందని ఆరోపించారు. శివాజీ చరిత్రను బీజేపీ వక్రీకరించిందని విరుచుకు పడ్డారు. ఆయన లౌకిక వాది అని చెప్పారు. మోదీ క్యాబినెట్‌లో ముస్లింలకు చోటు లేదని.. ఆనాడే శివాజీ సైన్యంలో ముస్లింలకు చోటు కల్పించారని చెప్పారు. శివాజీ జీవితంపై గోవింద్ పన్సారే అనే కమ్యూనిస్టు పుస్తకం రాస్తే.. అతడిని చంపేశారని ధ్వజమెత్తారు. బీజేపీకు వ్యతిరేకంగా ఉన్న వారిపై దాడులు చేస్తున్నారని.. కేసులు పెడుతున్నారని సీపీఐ నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ మీటింగ్‌లో రసాభాస

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ మీటింగ్‌లో రసాభాస చోటు చేసుకుంది. గతంలో ఫిక్స్ డిపాజిట్లు ఉన్న.. జీహెచ్‌ఎంసీ ప్రస్తుతం అప్పుల పాలు అయ్యిందని.. ఇందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని బీజేపీ, కాంగ్రెస్ కార్పొరేటర్లు వ్యాఖ్యలు చేశారు. అయితే వారిని బీఆర్ఎస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. మేయర్ పోడియంను బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కార్పొరేటర్లు చుట్టుముట్టారు. జీహెచ్‌ఎంసీ సమావేశంలో ఆంధ్ర వర్సెస్ తెలంగాణ అన్న చందంగా చర్చ జరిగింది. గ్రేటర్ హైదరాబాద్‌లో యాడ్స్ అన్నీ ఆంధ్ర కాంట్రాక్టర్స్‌కే ఇచ్చారని బీజేపీ వ్యాఖ్యలు చేసింది. అయితే హైదరాబాద్‌లో ఆంధ్ర వాళ్ళు ఉండవద్దా అని మేయర్ విజయలక్ష్మి ప్రశ్నించారు.

### మేయర్ ఆగ్రహం...

మరోవైపు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై మేయర్ సీరియస్ అయ్యారు. జీహెచ్‌ఎంసీ అభివృద్ధి కోసం పనిచేసే అధికారులే ఇక్కడ ఉండాలన్నారు. సిన్సియర్‌గా పనిచేసే ఆలోచన అధికారులకు లేకపోతే ప్రభుత్వానికి సరెండర్ చేయాలని కమిషనర్‌కు మేయర్ ఆదేశాలు ఇచ్చారు. నిర్లక్ష్యంగా ఉండే అధికారులను వెంటనే ప్రభుత్వానికి సరెండర్ చేయాలని మేయర్ విజయలక్ష్మి సూచించారు. కాసేపటి తర్వాత జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశం రేపటికి వాయిదా పడింది. రేపు ఉదయం ప్రశ్నోత్తరాలు – మధ్యాహ్నం బడ్జెట్‌పై చర్చించి.. కౌన్సిల్ ఆమోదం తెలుపను.

## టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

గ్రూప్–1 నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ రద్దు చేసింది. ఈ మేరకు సోమవారం వెబ్ నోట్‌ను విడుదల చేసింది. 2022 ఏప్రిల్‌లో 503 పోస్టులతో ఇచ్చిన గ్రూప్–1 నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్లు అందులో పేర్కొంది. 2022 ఏప్రిల్‌లో 503 పోస్టులతో గత ప్రభుత్వం గ్రూప్–1 నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే, పేపర్ లీకేజీ కారణంగా ఒకసారి, నిబంధనలు సరిగా పాటించలేదని రెండోసారి ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేశారు. కాగా మరో 60 గ్రూప్ –1 పోస్టులకు కొత్త ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. దీంతో గతంలో ఇచ్చిన నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేస్తూ టీఎస్‌పీఎస్సీ నిర్ణయం తీసుకుంది. మొత్తం పోస్టులతో కలిపి త్వరలోనే గ్రూప్ 1 పోస్టుల భర్తీ కోసం కొత్త నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి సిద్ధం

### విజయ సంకల్ప యాత్రగా నామకరణం

### నేటి నుంచి బీజేపీ రథ యాత్రలు..

### ప్రచారరథాలను ప్రారంభించిన కిషన్‌రెడ్డి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి కమలం పార్టీ సిద్ధమవుతోంది. రేపటి నుంచి మార్చి ఒకటి వరకూ తెలంగాణ బీజేపీ రథయాత్రలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే పార్టీ చేపట్టనున్న రథయాత్రలకు విజయ సంకల్ప యాత్రగా నామకరణం చేసింది. చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయంలో పూజలు నిర్వహించి విజయ సంకల్పయాత్ర ప్రచార రథాలను కిషన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కిషన్ రెడ్డి స్వయంగా ప్రచార వాహనాన్ని నడిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు కృష్ణాయాదవ్, ఈటల రాజేందర్, బీజేపీ నేతలు పాల్గొన్నారు. ఐదు క్లస్టర్లలో ఒకేసారి బస్సు యాత్రలను బీజేపీ ప్రారంభించనుంది. అస్సోం సీఎం, గోవా సీఎం, కేంద్రమంత్రి స్మృతి ఇరానీ తదితరులుఈ యాత్రలలో పాల్గొననున్నారు.



## స్నేహితుని కుటుంబానికి అండగా నిలుస్తాం... !

### స్నేహితుని కూతురుకు 50 వేల ఫిక్స్ డిపాజిట్ ... .!!

### ఎస్ఎస్సి మిలీనియం బ్యాచ్ విద్యార్థులు...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బసిరెడ్డిపల్లి గ్రామం నిరుపేద గీతావృత్తులో పుట్టిన కుటుంబానికి ఆదివారం రోజున, బచ్చన్నపేటలో పదవ తరగతి (ఎస్ ఎస్ సి) మిలీనియం బ్యాచ్ సహాయనిధి తరఫున గత కొంత కాలం క్రితం బ్యాచ్ మిత్రుడు బసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బాలగోని పరశురాములు గౌడ్ మరణించగా వారి కుటుంబానికి అండగా నిలవాలని గతంలో



స్నేహితులందరూ కలిసి ఏర్పాటు చేసుకున్న శాశ్వత సహాయనిధి నుండి పరశురాములు గౌడ్ కూతురు పవిత్ర పేరు మీద 50 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ చేసి బాండును ఆదివారం రోజు వారి కుటుంబ సభ్యులకు అందించారు.రాబోయే రోజుల్లో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని అధ్యక్షుడు వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయనిది కమిటీ అధ్యక్షులు మదూరి వెంకటేష్,ప్రధాన కార్యదర్శి నీల కుమారస్వామి, కోశాధికారి బొమ్మన శ్రీనివాస్, బ్యాంకు వ్యవహారాల ఇంచార్జ్ వేముల గణేష్, ఉపాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్,లికార్యదర్శులు కుడికాల సతీష్ ,బుర్ర శ్రీనివాస్లు, రావుల ఉపేందర్, బొమ్మేన ప్రసాద్ పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ ఎమర్జెన్సీని తీసుకురావాలి

### -తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం (టిడిఎఫ్)

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హెల్త్ ఎమర్జెన్సీ తరహాలో ఎడ్యుకేషన్ ఎమర్జెన్సీని తీసుకువచ్చి విద్యారంగంలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో విద్యారంగంలోని సమస్యలు వాటి పరిష్కారాలకు తీసుకోవాల్సిన చర్యలు అనే అంశంపై రూపొందించిన డ్రాఫ్ట్ రిపోర్టును విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ రెడ్డి, మధు కే రెడ్డి, గోనారెడ్డి మాట్లాడారు. ప్రస్తుతం విద్యారంగం పరిస్థితి చూస్తే తీవ్ర ఆందోళన కలిగిస్తుందని అన్నారు. విద్యార్థులకు కనీస అవగాహన లేకుండా విద్యా విధానం కొనసాగడం విచారకరమన్నారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు సైతం మూడవ తరగతి లెక్కల సైతం చేయలేక పోతున్నారన్నారు. ఇక పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు కూడా లీవ్ లెటర్ కూడా రాయాలని స్థితిలో ఉన్నారని ప్రభుత్వ నివేదికలే వెల్లడిస్తున్నాయన్నారు. ఇబ్బడి ముబ్బడిగా పుట్టుకొస్తున్న విద్యాసంస్థలపై విద్యాశాఖ నియంత్రణ లేనట్లు తెలుస్తోందని అన్నారు. అతిపెద్ద వ్యాపారంగా విద్యారంగం మారిపోవడం కూడా ఆందోళన కలిగించే అంశం అన్నారు. విద్యారంగానికి భారీ నిధులు కేటాయించాల్సి ఉండగా ఏడాది కేడాది నిధుల కేటాయింపు తగ్గిస్తున్నారన్నారు. కేటాయించిన నిధులను సైతం పూర్తిస్థాయిలో ఖర్చు చేయడం లేదన్నారు. దీంతో విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పూర్తిగా పడిపోతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో విద్యారంగ సమస్యలపై ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టి సమూల మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.



## జీవో నంబర్ 3తో మహిళా అభ్యర్థులకు తీవ్ర నష్టం..

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం టీఎస్పీఎస్సీలో మార్పుల కోసం ఒక మెమో తీసుకువచ్చిందని... ఫిబ్రవరి 10 వ తేదీన జీవో నంబర్ 3ను విడుదల చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జీవో నెంబర్ 3 తో మహిళలకు ఇస్తున్న 33.3 శాతం రిజర్వేషన్లు కోల్పోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రోస్టర్ పాయింట్‌లో రిజర్వేషన్లు రద్దు చేస్తున్నట్లు జీవోలో చెప్పిందని అన్నారు. ప్రభుత్వం రోస్టర్ పాయింట్ రిజర్వేషన్లు రద్దు చేయడం వలన బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళా అభ్యర్థులకు నష్టం జరుగుతోందన్నారు. మహిళా అభ్యర్థులు తమ ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. రోస్టర్ విధానం ఎత్తివేయడం ద్వారా మహిళా అభ్యర్థుల ఉద్యోగాలను పురుషులతో నింపే అవకాశం ఉందన్నారు. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో 16 లేదా 20 ఉద్యోగాలు ఉంటేనే మహిళా అభ్యర్థులకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. మారిన నిబంధనల మేరకు మల్టీజోన్ 1లో మహిళలకు గ్రూప్ 1లో మూడు ఉద్యోగాలు మాత్రమే వస్తాయన్నా రు. తెలంగాణ హైకోర్టు రోస్టర్ విధానంలో నవంబర్ 2022లో తీర్పు ఇచ్చిందన్నారు. కానీ కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు హైకోర్టుకు వెళ్లి పాత విధానాన్ని కొనసాగించారన్నారు. కాంగ్రెస్ ఇస్తామన్న 2 లక్షల ఉద్యోగాల్లో మహిళలకు 66వేల ఉద్యోగాలు రావాలన్నారు. రేవంత్ రెడ్డి రాజకీయాలపై పెట్టిన శ్రద్ధ రోస్టర్ విధానంపై పెడితే మహిళలకు ఇబ్బంది వచ్చేది కాదన్నారు. ప్రభుత్వం వెంటనే జీవో నంబర్ 3 ను రద్దు చేయాలని.. ఈ విషయంపై సోనియాగాంధీకి లేఖ రాస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో మహిళల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు అన్యాయం జరుగుతోందని కవిత వ్యాఖ్యలు చేశారు.

## వికసిత్ యూపితోనే వికసిత్ భారత్ సాధ్యం: ప్రధాని మోదీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

యూపి అంటే ఒకప్పుడు ఘర్షణలు, కర్ఫ్యూలే ఉండేవని..కానీ, ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కార్ కారణంగా యూపి శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాన మోదీ అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఉత్తర ప్రదేశ్‌లో రూ.10 లక్షల కోట్ల విలువైన 14,000 ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్‌లో జరుగుతున్న అభివృద్ధిపై విదేశాల్లో కూడా చర్చ జరుగుతుందన్నారు. యూపి ఎంపిగా ఉండడం తన అదృష్టమన్నారు. యూపిలో ఇప్పుడు పరిస్థితులు చాలా మారిపోయాయని.. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. వికసిత్ యూపితోనే వికసిత్ భారత్ సాధ్యమిన మోదీ అన్నారు.

## డిజిపిని మార్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మేడారం సమ్మక్క – సారలమ్మ జాతర బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించెందుకు మేడారం కు విచ్చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ అతిధి గృహానికి చేరుకున్న రాష్ట్ర పోలీస్ డి.జి.పి రవి గుప్తను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మార్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు. అనంతరం డిజిపి సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

## మేడారం సమ్మక్క సారలమ్మ లను దర్శించిన మంత్రులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



మేడారం జాతర:: హెలిప్యాడ్ ద్వారా మేడారం చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.స్వాగతం పలికిన రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.మేడారం జాతర లో తులాభారం లో కూర్చొని ఎత్తు బంగారం సమర్పించి.శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క.

# ముఖ్య మంత్రి అల్పాహారం అందరికీ కాదా కొందరికేనా


## విస్మయం లో ప్రభుత్వ పాఠశాలల తల్లిదండ్రులు విద్యార్థులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

2023 అక్టోబర్ ఎన్నికల కోడ్ ముందు మాసంలో అట్టహాసంగా తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహారం అనే పథకాన్ని రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్సీలు స్థానిక ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాల్లో అట్టహాసంగా ప్రారంభించి దసరా పండుగకు ముందు ప్రారంభించి దసరా తర్వాత అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్లు దీనికోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు అప్పటి ముఖ్యమంత్రి ఐటీ మంత్రి నీటి మంత్రి తో సహా అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల విద్యా అభివృద్ధి కోసం వారికి పౌష్టికాహారం అందించడం కోసం మంచి విద్యార్థులుగా ఎదగడం కోసం శారీరక మానసిక ఎదుగుదల కోసం ఈ యొక్క ముఖ్యమంత్రి అల్పాహార పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని వారం రోజులకు మెనూ కూడా సిద్ధం చేసి,ఇడ్లీ,వడ,పూరి,ఉగ్గాని,కిచిడి,చపాతీ,ఇలా అన్ని నిర్ణయించి ,అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు బడ్జెట్ కేటాయిస్తున్నట్లు ప్రకటించి పథకాన్ని ప్రారంభించడం జరిగిన విషయం విధితమే కానీ ఆ పథకం అందని ద్రాక్ష గానే మిగిలింది ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడ




కూడా ఆ పథకం అమలు కావడం లేదు దేశాయిపేట కాశిబుగ్గ సుందరయ్య నగర్ కిలా వరంగల్ పైడిపల్లి వంటి పాఠశాలలో ఎక్కడ కూడా ఆ పథకం అమలు కావడం లేదు ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారులను సంప్రదించగా కొన్ని సెలెక్టెడ్ పాఠశాలల్లో మాత్రమే ఈ యొక్క అల్పాహార పథకం అమలులో ఉన్నదని జవాబు ఇచ్చినట్లు సమాచారం కానీ రాష్ట్ర ప్రభుత్వం గతంలో అట్టహాసంగా ప్రారంభించిన టువంటి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని కొన్ని పాఠశాలలకే పరిమితం చేసి మిగతా అన్ని పాఠశాలలో అమలు చేయకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు కొన్ని సెలెక్టెడ్ పాఠశాలలో మాత్రమే అల్పాహార పథకం అమలు చేయడానికి గల కారణాలేమిటో విద్యార్థులకు తల్లిదండ్రులకు అర్థం కానటువంటి పరిస్థితి ఇప్పటికైనా కొత్తగా తెలంగాణ రాష్ట్రంలో




ఏర్పాటైనటువంటి ప్రభుత్వం ఈ విషయమై ఆలోచించి రాష్ట్ర మంత్రివర్గం అన్ని పాఠశాలల్లో ఈ యొక్క పథకం అమలు అయ్యేలా రాష్ట్రంలో ఉన్నటువంటి అందరు విద్యార్థులు ఉదయం పూట అల్పాహారం తినే విధంగా వారి శారీరక మానసిక ఎదుగుదలకు అందరు విద్యార్థులు మాదిరిగానే వీరికి కూడా అందించాలని పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పట్ల వారి స్థితిగతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వాలకి కానీ అధికారులకు కానీ ఇటువంటి నిర్లక్ష్యం మంచిది కాదని ప్రజలు ఈ విధమైన తేడాల పట్ల విస్మయం వ్యక్తం చేస్తూ అందరికీ ఈ పథకం అమలు చేయాలని కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ డ్రామా పోటీలకు ఎంపికైన దేశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు.




**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణా రాష్ట్ర విద్యా పరిశోధన మండలి ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఇంగ్లిష్ డ్రామా పోటీల్లో దేశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి ఈ నెల 26న జరిగే రాష్ట్ర స్థాయి ఇంగ్లిష్ డ్రామా పోటీలకు ఎంపికయ్యారు.లింగ వివక్షకు వ్యతిరేకంగా "ఆడపిల్లను కాపాడుకుందాం"అనే సామాజిక అంశాన్ని నేపథ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన ఆంగ్ల నాటకం న్యాయనిర్ణేతలు ప్రేక్షకులు ఉపాధ్యాయుల మన్నన పొందింది. ఈ కార్యక్రమంలో ఎల్టా బాధ్యులు టి వెంకటేశ్వర రావు, పూల శ్రీనివాస్, పి సంపత్ కుమార్, కె రవి కుమార్, వి లక్ష్మణ్, వీరన్న పాల్గొన్నారు గైడ్ టీచర్ భూముల రాజేష్ స్వయంగా రచించి దర్శకత్వం వహించిన ఈ డ్రామా ను శ్రేయ,వరుణ్, హర్షిత, వర్షిణి ,విశ్వాణి అద్భుతంగా ప్రదర్శించారు .రాష్ట్ర స్థాయి ఇంగ్లిష్ డ్రామా పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యా యులు మధుసూధన్ రెడ్డి, పీఈటి నిషాంత్ ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## ఇంటర్మీడియట్ హాల్ టికెట్స్ విడుదల చేసిన తెలంగాణ సర్కార్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఫిబ్రవరి 19తెలంగాణ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష హాల్ టిక్కెట్లు నేడు విడుదల చేశారు. హాల్ టిక్కెట్లు ఇంటర్ బోర్డు అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయి. మొదటి సంవత్సరం విద్యార్థులు %జుూూజ% లేదా మొదటి సంవత్సరం హాల్ టికెట్ నంబర్తో థియరీ పరీక్ష హాల్ టిక్కెట్ను డౌన్లోడ్ చేసుకోవచ్చు.రెండవ సంవత్సరం వారు మొదటి సంవత్సరం లేదా రెండవ సంవత్సరం హాల్ టిక్కెట్ నంబర్తో డౌన్లోడ్ చేసుకోవచ్చు. హాల్ టిక్కెట్ల లో ఫోటోలు, సంతకాలు ఇతర సవరణలను కళా శాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లి వాటిని సరిదిద్దు కునే సౌకర్యం ఉంది.ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, ఫిబ్రవరి 28 నుండి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించన న్నారు. ఆయా తేదీలలో ప్రతిరోజూ ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి.ఈ ఏడాది 9.8 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్నారన్నారు.

## వరంగల్ పోలీస్‌కు కీర్తి ప్రతిష్టలు తీసుకరావాలి

### -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా







**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు కీర్తి ప్రతిష్టలు తీసుకవచ్చే రీతిలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ట్రైనీ కానిస్టేబుళ్ళకు పోలీస్ కమిషనర్ సూచించారు. పోలీస్ కానిస్టేబుళ్ళ నియామకంలో భాగంగా స్టయిఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళగా ఎంపికై తొమ్మిది నెలల శిక్షణకు వెళ్ళుతున్న ట్రైనీ కానిస్టేబుళ్లతో వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన పోలీస్ కానిస్టేబుళ్ళ నియామాకాల్లో మొత్తం 658 అభ్యర్థులు ట్రైనీ కానిస్టేబుళ్లుగా ఎంపిక కాగా ఇందులో 472 మంది పురుషుల్లో 291 మంది సివిల్ ట్రైనీ కానిస్టేబుళ్ళు, 181 మంది ఆర్మూడ్ రిజర్వ్ ట్రైనీ కానిస్టేబుళ్ళు వున్నారు. అలాగే 196 మంది మహిళా ట్రైనీ కానిస్టేబుళ్ళల్లో ఉన్నట్లు తెలిపారు.

## వైరా నూతన ఎంవీఐగా బాధ్యతలు చేపట్టిన వరప్రసాద్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా ఏ. వరప్రసాద్ సోమవారం వైరా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన శంకర్ నాయక్ బదిలీపై ఆసిఫాబాద్ జిల్లాకు వెళ్లిన విషయం విధితమే.ఖమ్మంలో విధులు నిర్వహిస్తున్న వరప్రసాద్ ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. వాహనాలకు అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తనను నేరుగా సంప్రదించాలని కోరారు.

## మండల యూత్ కాంగ్రెస్ కార్యనిర్వహణ అధ్యక్షుడిగా పవన్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గీసుకొండ మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన కొమ్ము పవన్ ను మండల యూత్ కాంగ్రెస్ కార్యనిర్వహణ అధ్యక్షుని గా నియమిస్తూ నియమకపత్రాన్ని అంజేసిన మండల యూత్ అధ్యక్షుడు ఆకుల రుద్ర ప్రసాద్. ఈ సందర్భంగా కొమ్ము పవన్ మాట్లాడుతూ నన్ను నమ్మి ఇంత గొప్ప



అవకాశాన్ని ఇచ్చినందుకు యూత్ ప్రెసిడెంట్ రుద్ర ప్రసాద్, మండల పార్టీ అధ్య క్షులు తుమ్మనపల్లి శ్రీనివాసి కి కతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్ట పాడుతా అని అన్నారు.

## ఎన్నికల్లో నోడల్ అధికారుల పాత్ర ముఖ్యం

### 20 మంది నోడల్ అధికారుల నియామకం

### కలెక్టర్ హరి చందన



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**



రానున్న లోక్ సభ సాధారణ ఎన్నికలలో నోడల్ అధికారుల పాత్ర ముఖ్యమని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. నోడల్ అధికారులందరు వారి బాధ్యతలను ,వారి పాత్రను తెలుసుకొని ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని తెలిపారు. సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలకు నియమించబడిన నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సుమారు 20 మంది జిల్లా అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు.ీ నియర్ సిటీజన్లు,ట్రాన్స్ జెండర్లు, దివ్యంగ ఓటర్ల హెూమ్ వోటింగ్ విధానం ఓటు హక్కు,ఓటు ప్రాధాన్యత పై డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్య సంస్థలలో అవగాహన కార్యక్రమాల నిర్వహన, మాడల్ పోలింగ్ కేంద్రాలను మంచి డిజైన్లతో రూపందించడం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు,సి -విజిల్,ఫిర్యాదుల స్వీకరణ,పోస్టల్ బ్యాలెట్,పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు తదితర అంశాలపై నియమించబడిన నోడల్ అధికారులు వారి విధులు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్,అదనపు ఎస్ పి రాములు నాయక్,పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వర రావు,జెడ్ పి సి ఈ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## డెంగ్యూ తో బాధ పడుతున్న మంత్రి కొండా సురేఖ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటున్న సమయంలో జ్వరం బారిన పడి, తన మంత్రిత్వశాఖల పరిధిలోని కార్యక్రమాలను ఇంటి నుంచే పర్యవేక్షిస్తూ వస్తున్నారు. ఐదు రోజులగా జ్వరం తగ్గకపోవడంతో వైద్యులు పలు వైద్య పరీక్షలు చేసి డెంగ్యూ పాజిటివ్ గా నిర్ధారించారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని తన నివాసంలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటూ, రోజువారి కార్యక్రమాలను మంత్రిగారు పర్యవేక్షిస్తున్నారు. మేడారం జాతర పనుల పురోగతిని, ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకుంటూ, అవసరమైన సూచనలు చేస్తున్నారు. మరో రెండు మూడు రోజుల్లో కోలుకొని, పునరుత్తేజంతో మేడారం సమ్మక్క సారక్క జాతరలో మంత్రి పాల్గొంటారనీ మంత్రి ప్రజా సంబంధాల అధికారి ఒక ప్రకటన లో తెలిపారు.

## స్టడీ మెటీరియల్ అందజేసిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

రాబోయే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో వరల్డ్ విజన్ సంస్థ సభ్యులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్ సోమవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చేతుల మీదుగా పలువురు విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వరల్డ్ విజన్ సంస్థ సభ్యులకు నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా వీరు వెనుకబడిన ప్రాంతాలు గుర్తించి అక్కడ చదివే పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడం నిజంగా అభినందనీయం అని తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఇట్టి స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. చదువుల విషయంలో ప్రైవేట్ పాఠశాలలకు బిదీటుగా ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడుతున్నాయు అని తెలిపారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా చదవాలని సూచించారు. వచ్చే పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొని రాబోయే రోజుల్లో మరింత ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో వరల్డ్ విజన్ సభ్యులు కృష్ణ,విజయ్ కుమార్,పలువురు కాలనీవాసులు మాల్లోజు రవి,ప్రకాష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ డిఇ వెంకటేశ్వర్లుకు షోకాజ్ నోటీసులు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ టీఎస్పీడిసిఎల్ డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లుకు షోకాజ్ నోటీసులు ట్రాన్స్కో సీఎండి సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. ఇటీవల త్రిపురారం మండలంలో ట్రాన్స్ఫార్మర్ మరమత్తు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా జరిగి ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఎల్సి తీసుకోవడంలో నిర్లక్ష్యం, వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహించినందుకు గాను షోకాజ్ నోటీసులు జారీ చేశారు. త్రిపురారం మండల సబ్ స్టేషన్ వద్ద రైతులు రెండు రోజులపాటు విద్యుత్ సరఫరా కోసం పెద్ద ఎత్తున ధర్నా చేయడంతో ఆ విషయం సీఎండి దృష్టికి వెళ్ళింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు సమగ్ర వివరాలను తెప్పించుకొని విచారణ జరిపారు.కాగా నల్గొండ సర్కిల్ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ కూడా షోకాజు నోటీసులు జారీ చేసినట్టు సమాచారం. ఈ విషయంపై డిఈ వెంకటేశ్వర్లును వివరణ కోరెందుకు ఫోన్లో యత్నించగా స్పందించలేదు. కింది స్థాయి అధికారులు సిబ్బంది మాత్రం అంత చిన్న తప్పుకు సస్పెండ్ చేయాలని బదిలీ అయి ఉండవచ్చని పేర్కొంటున్నారు.

# సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ కి శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ మహేష్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ గా విచ్చేసిన ఎం.రవిబాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు వార్డు కౌన్సిలర్స్ షేక్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి ఎంపిడిఓ గా శారదాదేవి



**వేములపల్లి అక్షితప్రతినిధి:**

వేములపల్లిమండలప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా శారదా దేవి సోమవారం బాధ్యతలు చేపట్టారు.ప్రస్తుతం ఎంపీడీఓగా పనిచేసిన అవిరెండ్ల జానయ్య నారాయణపేట్ కు బదిలీ కావడంతో అయన స్థానంలో శారదదేవిని ఎంపిడిఓ గా నియమించారు.శారదదేవి కి కార్యాల య సిబ్బంది పుష్పగుచ్చం అందించి శాలువా కప్పిసన్మానించారు.ఈసందర్బంగా ఎంపీడీవో శారదాదేవి మాట్లాడుతూప్రజాసమస్యలను పరిష్కరించేందుకుతనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**అక్షిత న్యూస్ రాయపర్తి**


మండలంలోని కొండూరు గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము కుమార్ కుమార్తె శరణ్య నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి కొలన్ పల్లి ప్యాక్స్ చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు గ్రామ ఉప సర్పంచ్ కొమ్ము రాజు గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్ అడ్లూరి శ్రీనివాస్ గూడూరు విష్ణు పాల్గొన్నారు.

# విస్తరణ పనులు ఇష్టారాజ్యం

## ఎన్ హెచ్ పనులపై భార్గవ్ ఆగ్రహం

## ఉన్నతాధికారులకు ఫిర్యాదు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



జాతీయ రహదారుల విస్తరణ పనులు అస్తవ్యస్తంగా సాగుతున్నాయి. మిర్యాలగూడ పట్టణంలో జరుగుతున్న నేషనల్ హై వే విస్తరణ పనులను క్రమపద్ధతిలో కాకుండా ఇష్టారీతిలో రోడ్డు వెడల్పు చేయకుండా, మురుగు కాల్వలు నిర్మిస్తునా న్నరని నల్లగొండ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్టు మిర్యాల గూడ మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ సోషల్ మీడియాలో సోమవారం పేర్కొన్నారు.మురుగు కాల్వలు తవ్వే సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం లేదని, రక్షిత మంచి నీటి పథకం పైపులు పగులుతున్నాయని నీటి సరఫరాకు ఆటంకం కలుగుతున్నదన్నారు.వాటర్ పైప్ లైన్ మీద కరెంట్ స్తంభాలు పెడుతున్నారన్నారు. ఎంత వెడల్పు చేస్తున్నారనే విషయం తెలియడం లేదన్నారు.



# విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట..











**-జేఎన్టీయు రూపురేఖలు మార్చి.. ఆదర్శంగా తీర్చిదిద్దుతా..**

**- ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు ముందుకెళ్లి..సంస్కారవంతులైన పౌరులుగా ఎదగాలి..**

**-సమాజ హితం కోసం నూతన ఆవిష్కరణలు ఉండాలి..**

**- మహిళల చదువుతూనే సమాజలో మార్పు..**

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ...**

**- జేఎన్టీయులో విద్యార్థులతో సమావేశం**

**రూ.4.30 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన...**

**- అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల నిర్వహణపై ప్రిన్సిపాల్పై మంత్రి ఆగ్రహం..**

**అందోలు, అక్షిత ప్రతినిధి:**

విద్యా వైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేయనుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం అందోలు నియోజకవర్గ పరిధిలోని చౌటకూరు, అందోలు మండలాల్లో రూ. 4.30 కోట్ల విలువ చేసే పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జేఎన్టీయు కళాశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. నేను కూడా బీఇ సివిల్ కోర్సును పూర్తి చేసి సివిల్స్కు సిద్ధం అవుతున్న సమయంలో నా తండ్రి హఠాత్మరణంతో రాజకీయాల్లోకి రావాల్సి వచ్చిందని, 1989లో మొదటిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లు తెలిపారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై విద్యాశాఖా, మార్కెంటింగ్శాఖ, ఉన్నత విద్య, సాంకేతిక విద్యశాఖతో జేఎన్టీయులో ఆడిటోరియం, స్టేడియం, గెస్ట్హౌస్, క్లాక్టవర్ నిర్మాణాలు చేపట్టేందుకు అవసరమైన నిధులను మంజూరు మంజూరు చేయించి రెండేళ్లలో పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. జేఎన్టీయు ఏర్పాటు నా స్వప్నమని, పదేళ్ల తర్వాత జేఎన్టీయులో కాలుపెడితే తనకు చాలా సంతోషం కల్గిందన్నారు. గతంలో తాను ఉన్నత విద్యా శాఖ మంత్రిగా ఉన్న సమయంలో తన నియోజకవర్గంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, మహిళా వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలో మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళలు ఉన్నత విద్యావంతు లైతే సమాజంలో మార్పు వస్తుందన్నారు . సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు లక్ష్యాలను నిర్ణయించు కోవాలన్నారు లక్షల సాధన కోసం నిరంతరం శ్రమించాల న్నారు. కళాశాలలో సమాజ హితం కోసం అవసరమైన నూతన ఆవిష్కరణలు జరిగేలా విద్యార్థులు అధ్యాపకులు కృషి చేయాలన్నారు కళాశాలలో ఇండోర్ స్టేడియం ఆడిటోరియం సైన్ సెంటర్ ఏర్పాట్లకు కృషి చేసినట్లు తెలిపారు . సమాజ అభివృద్ధిలో విద్యార్థులు పంచుకోవాలని అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అన్న భావనతో విద్యార్థులు ముందుకెళ్లాలని సూచించారు. సమాజంలో మీవంతు భాగస్వామ్యం అవసమరని, సామాజిక సేవలను కూడా అలవరచుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ తాను కూడా బీటెక్ చదవి, సివిల్స్ ప్రిపేర్ అయ్యానని, కలెక్టర్గా ఎంపికయ్యాయనని ఆమె అన్నారు. మంత్రి సహకారంతో ప్రభుత్వ విద్యాసంస్థలు


**అగ్రికల్చర్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పై మంత్రి ఆగ్రహం...**

ఇది కళాశాలనేనా, 25 ఎకరాల స్థలంలో వ్యవసాయ పాలిటెక్నిక్ను ఏర్పాటు చేస్తే వాటి నిర్వాహణ ఇంత అధ్వాన్నమా? ఇక్కడకు రావాలంటేనే నాకు సిగ్గుగా అనిపిస్తుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రిన్సిపాల్ వందనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల డార్మెటరీ ఎక్కడుందని, వారికి రక్షణ ఉందా? అని ప్రశ్నించారు. కళాశాలలో ఏమేమి ఇబ్బందలున్నాయని విద్యార్థులను ప్రశ్నించగా ఏమి లేవని విద్యార్థినిలంతా తల ఉపడంతో మీరు ఎవరికి బయపడకూడదని నిజం చెప్పాలని మంత్రి కోరారు. మంత్రి స్వయంగా తరగతి గదులను పరిశీలించారు. వెంటనే ప్రహరిగోడ నిర్మాణాన్ని పూర్తి చేసి ఫ్లడ్లైట్లు ఏర్పాటు చేయాలని, డార్మెటరీకి వెళ్లే దారిలో కూడా లైట్లు లేవని మంత్రి కాంట్రాక్టర్ను ఆదేశించారు. కళాశాలకు దారిని జాతీయ రహదారికి ప్రక్క నుంచి నేరుగా కళాశాలలోకి వచ్చేలా ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన అదనపు నిధులను నేను మంజూరు చేయిస్తానని కాంట్రాక్టర్కు సూచించారు. అగ్రికల్చర్ పాలిటెక్నిక్లో ఏఏ సబ్జెక్టులు బోదిస్తారని, అడిగి తెలుసుకున్నారు. ఈ భవనంలోనే డాట్ సెంటర్ కూడా ఉందని తెలుసుకొని సంబంధిత అధికారి డాక్టర్ రాహుల్ విశ్వకర్మను పిలిపించి వివరాలు తెలుసుకున్నారు.

**రూ.4.30 కోట్ల పనులకు శంకుస్థాపన**

అందోలు, చౌటకూర్ మండలాల్లో రూ.4.30 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి దామోదర్ శంకుస్థాపన చేశారు. చౌటకూర్ మండలంలోని న్యావొన్నాపురం వద్దనున్న జన రల్ పాలిటెక్నిక్ కళాశాల కంపౌండ్ వాల్ కోసం రూ.1.41 కోట్లు, సుల్తాన్పూర్ జేఎన్టీయూ ప్రహారీగోడ నిర్మాణానికి రూ.1.43 కోట్లు, ఎన్ఆర్ఈజీఎస్ కింద జేఎన్టీయూలో సీసీ రోడ్ల ఏర్పాటుకు రూ.78 లక్షలు, అందోలు మండలం సంగపేట వద్దనున్న అగ్రికల్చర్ మహిళ పాలిటేక్నిక్ కళాశాల ప్రహారీగోడకు రూ.48 లక్షలు, సీసీ రోడ్ల కోసం రూ.20 లక్షలు మంజూరైనట్లు మంత్రి తెలిపారు. ఆయా పనులకు సంబంధించిన ఆయన శంకుస్థాపన చేశారు. ఇవేకాకుండా జేఎన్టీయూలో ఆడిటోరియం, గెస్ట్హౌస్ నిర్మాణాలకు సంబంధించి నిధుల మంజూరుకు ప్రతిపాదనలను పంపించాలని అధికారులను ఆదేశించారు. మహిళ పాలిటేక్నిక్ కళాశాలలో మైదానం చదును చేయించాలని విద్యార్థినీలు కొరగా ఆయన చెయిస్తానని చెప్పారు. అనంతరం ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని ప్రతిపాదిత నర్సింగ్ కళాశాల 150 పడకల ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ తో కలిసి మంత్రి దామోదర్ పరిశీలించారు. ఈ పర్యటనలో సంగుపేటలోని అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి కళాశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు కళాశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామని మంత్రి వెల్లడించారు . కళాశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జేఎన్టీయూ వైస్ చాన్సలర్ కట్ట నర్సింహరెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్రెడ్డి, జేఎన్టీయూ ప్రిన్సిపాల్ నర్సింహ, ఆర్డీవో పాండు, ఏడీఏ అరుణ, ఏవో విజయ రత్న, మున్సిపల్ కౌన్సిలర్లు ఎస్.సురేందర్గౌడ్, ఎ.చిట్టిబాబు, రేఖా ప్రవీణ్, హరికృష్ణాగౌడ్, అగ్రికల్చర్ కళశాల ప్రిన్సిపాల్ స్పందన, ఎంపీడీవో రాజేష్, డిప్యూటీ తహశీల్దార్ మధుకర్రెడ్డి, జడ్పీటీసీ రమేష్, నాయకులు పద్మనాభరెడ్డి, శివరాజ్, మున్నూరు కిషన్, శివకుమార్, ప్రవీణ్ కుమార్, నత్తి దశరత్, గొవర్ధన్, మల్లేశంతో పాటు తదితరులు ఉన్నారు.

# శివాజి పోరాట పటిమ స్ఫూర్తి దాయకం




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మరాఠా పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ పోరాట పటిమ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో సోమవారం హిందూ వాహిని ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ హైందవ ధర్మాన్ని కాపాడేందుకు మొగలాయిలతో అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు ఛత్రపతి శివాజీ అన్నారు. ఆయన పోరాట పటిమ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. హిందూ వాహిని ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఛత్రపతి శివాజి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహ స్థాపనకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ కృషి చేయాలని హిందూ వాహిని నాయకులు కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడునూకల వేణుగోపాల్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తం రెడ్డి, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహక్ బంటు జనార్ధన్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు పెద్ద బోయిన వెంకటరమణ,హిందు వాహిని జిల్లా అధ్యక్షుడు పెద్ద బోయిన రామకృష్ణ,ఉపాధ్యక్షుడు పందిరి మధు, పట్టణ అధ్యక్షుడు మహేష్, ఉపాధ్యక్షుడు రాజేష్, ఉదయ్, రావుల నాగరాజు, అజయ్, పరమేష్, బాలకృష్ణ, జగన్, నరేష్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## సాహితీవేత్తల కృషి ప్రశంసనీయం

**- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రశంస**









**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల వెల్లంకి గ్రామానికి చెందిన ప్రముఖ సాహీతీవేత్త కూరెళ్ల విఠలాచార్య ఏర్పాటు చేసిన గ్రంథాలయం నూతన భవనం ని ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూరెళ్ల విఠలాచార్య వృద్ధాప్యంలో సాహిత్య రంగంతో పాటు సామాజిక రంగానికి సేవ చేయటం గర్వించదగ్గ విషయమన్నారు. అక్షర జ్ఞానం పెంపొందించాలనే లక్ష్యంతో సోంత ఇంటినే గ్రంథాలయం గా మార్చడం ప్రశంసనీయం అన్నారు. దేశ అత్యున్నత పురస్కారం పద్మ శ్రీ లభించడం చాలా అభినందనీయం అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కవులు, సాహితీ వేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానాన్ని పంచేది గ్రంధాలయమే...



**- జ్ఞాన యజ్ఞాన్ని అందరికీ పంచాలని**

**- ఆచార్య కూరెళ్ల విఠలాచార్య అభిమతమం**

**- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్**

**- హాజరైన జిల్లా కలెక్టర్ జెండగే హనుమంతు కొడింబా, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్**

**- సాయి సభా మందిరం ప్రారంభం**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

జ్ఞానాన్ని పంచేది గ్రంధాలయమని, జ్ఞాన యజ్ఞాన్ని అందరికీ పంచాలన్నదెన్ఆచార్య కూరెళ్ల విఠలాచార్య అభిమతమని, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కూనూరు లక్ష్మణ్ గౌడ్ అన్నారు. సోమవారం నాడు రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలో ఆచార్య కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయంలోని సాయి సభా మందిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక పని చేయాలంటే ఎంత కష్టమో అందరికీ తెలుసని, అలాంటిది గ్రంథాలయాన్ని ప్రారంభించే బృహత్కార్యాన్ని విఠలాచార్య ప్రారంభించి సఫలీకృతులయ్యారని, కర్త కర్మ క్రియ అంతా వారేనని అన్నారు. గ్రంథాలయాల ఏర్పాటు వంటి మంచి కార్యక్రమాలు సమాజానికి చాలా కావాలని, 60 ఏళ్ల కిందనే వారు పుస్తక ప్రాముఖ్యతను గమనించి గ్రంథాలయాలను ప్రారంభించాలని అనుకున్నారని, అక్షరాస్యత పెంచాలని వారి ఉద్దేశమని అన్నారు. రాజా రామ్మోహన్ రాయ్ లాంటి సంఘ సంస్కర్తలు గ్రంథాలయాలు లేకపోతే విద్య లేదని, సమాజానికి ఉపయోగం లేదని గ్రహించి స్వాతంత్ర ఉద్యమంతోపాటు గ్రంథాలయాల ఉద్యమాలు కూడా సమాంతరంగా నడిపారని అన్నారు. రాష్ట్రంలో 1892 లో హైదరాబాద్ అఫజల్ గంజ్ లో మొదటి గ్రంథాలయం ప్రారంభమైందని, 1901 లోని కోఠి లోని శ్రీకృష్ణదేవరాయ లైబ్రరీ, 1943 లో ఆంధ్ర ఆంధ్ర సరస్వతి వారి లైబ్రరీ ప్రారంభమై ప్రజలకు ఎంతో మేలు చేకూర్చాయని, వట్టికోట ఆల్వార్ స్వామి, స్వామి రామానంద తీర్థ వంటి ప్రముఖులు గ్రంధాలయోద్దారణకు కృషి చేశారని, వారి బాటలోనే విఠలాచార్య గారు పుస్తకం విలువ తెలిసి 1984 లో వెల్లంకి గ్రామంలో గ్రంథాలయాన్ని ప్రారంభించారని, జ్ఞానం అందరికీ పంచాలనేది వారి కోరిక అని అన్నారు. వారికి పల్లెలు అంటే ఎంతో ఇష్టమని, అందుకే ఎల్లంకి గ్రామాన్ని పట్టుకొని ఉన్నారని, నగరాలలోని వారు ఊర్లలోకి రావాలని, గ్రామాలలోని గ్రంథాలయాలలో చదువుకోవాలని వారు ఆనాడే చెప్పారని అన్నారు. వారు ఇప్పటివరకు 30 పుస్తకాలు రాశారని, క్రమశిక్షణ, హార్డ్ వర్క్











వారి ఆరోగ్య రహస్యమని అన్నారు. భారత ప్రధానమంత్రి స్వయంగా మన్ కీ బాత్ లో విఠలాచార్య గురించి ప్రస్తావిస్తూ గ్రంథాలయాల ఏర్పాటుకు, పుస్తకాల సేకరణకు చేస్తున్న కృషిని వివరించారని అన్నారు. చివరికి పద్మశ్రీ కూడా వారిని వరించిందని, పద్మశ్రీ వెల్లంకి గ్రామానికి వచ్చిందని, వచ్చే ఏప్రిల్ మాసంలో ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల పద్మశ్రీ అందుకుంటారని, ఇది వెల్లంకికే కాదు అందరికీ గర్వకారణమని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రకటించిన పద్మశ్రీ పురస్కారాలలో మన జిల్లాకు రెండు పద్మశ్రీలు వరించాయని, చదువడం పైన ప్రేమను పెంచినందుకు కూరెళ్ల విఠలాచార్య కి, భగవద్గీతను బంజారా భాషలో వ్రాసినందుకు డాక్టర్ కేతావత్ సోమలాల్ కి రావడం అందరికీ గర్వకారణమని అన్నారు. కూరేళ్ల విఠలాచార్య సమాజానికి ఏదో చేయాలనే దృక్పథం, నిరంతర కృషి వలన అవార్డులు వస్తున్నాయని, నిజజీవితంలో వారిలాగా సాధారణంగా బ్రతకడం అందరం నేర్చుకోవాలని అన్నారు. ప్రస్తుతం దూసుకుపోతున్న యుగంలో గ్రంథాలయం స్థాపన గొప్ప విషయని, రీడింగ్ అలవాటుకు అందరం కృషి చేయాలని, ఇలాంటి కార్యక్రమాలకు సార్థకత ఉంటుందని అన్నారు. జస్టిస్ కె.లక్ష్మణ్, డాక్టర్ విఠలాచార్యల గురు శిష్య బంధం ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఉన్నత స్థానాలకు చేరిందని అన్నారు. విఠలాచార్య ఆకాంక్షలు అందరం విజయవంతం చేయాలని, చదవడంలోని గొప్పతనాన్ని గ్రహించాలని అన్నారు.డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా రెండు మూడు ఏళ్లకైనా ఒకసారి అందరం పల్లెకు రావాలని, పల్లెలో పుట్టినందుకు ఎంతో కొంత పల్లెటూర్లకు సేవ చేయాలని, నాకు వచ్చిన అవార్డులు పల్లెటూరికే అంకితమని, నా ఆస్తి గ్రంథాలయమే అని అన్నారు. నాకు మంచి శిష్యులు ఉన్నారని, నా గ్రంథాలయంలోని పుస్తకాలు వాటంతట అవే వచ్చాయని, సాహితీ మిత్రులు ఇచ్చారని అన్నారు. ఇది ఒకరితో అయ్యేది కాదని అందరం కలిస్తేనే నెరవేరుతుందని, రాష్ట్ర ప్రభుత్వం నాకు ప్రకటించిన 25 లక్షలకు మరో 25 లక్షలు జోడించి గ్రంథాలయాల కృషికి వెచ్చిస్తానని అన్నారు.ప్రముఖ సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ మాట్లాడుతూ నేను పుట్టిన చల్లగరిగ గ్రామంలో గ్రంథాలయాన్ని నిర్మిస్తున్నానని, నా సినీ జీవితం లోని సాహితీ ప్రక్రియకు గ్రంథాలయమే కారణమని, నా పాటకు మూలం నా ఊరు నా గ్రంథాలయమే అన్నారు.కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పోరెడ్డి రంగయ్య, రచయితలు, కవులు సాహితీ ప్రియులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

**అక్షిత న్యూస్ రాయపర్తి**



మండలంలోని బంధనపల్లి కొత్తూరు ఏకే తండా సూర్య తండా పెరికేడు రాగన్న గూడెం మహబూబ్నగర్ రాయపర్తి కేశవాపురం జింకురాం తండా బురాన్పల్లి కాట్రపల్లి పోతిరెడ్డిపల్లి కిష్టాపురం మొరిపిరాల పాన్యా నాయక్ తండ ఆర్ఆర్ కాలనీ కొలనుపల్లి గ్రామాలలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అయా గ్రామాలలోని మహిళలకు సోమవారం రోజు చీరలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు ముఖ్య నాయకులు సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్ రాయపర్తి టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవమునకు విచ్చేసిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి.........

**అక్షిత, తిరుమలగిరి (సాగర్)**



హైదరాబాద్ లోని, యస్.పి.ఆర్ గార్డెన్స్,ఆర్.సి.ఐ రోడ్,బాలాపూర్,సామల మందిర్,సామల వారి మరియు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆహ్వానం మేరకు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి... శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి గణపతి నవగ్రహ శిఖర ధ్వజ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం అంగరంగ వైభవంగా మూడు రోజుల పాటు నిర్వహించడం జరిగింది.అభయాంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వహించడం జరిగింది.తదనంతరం తీర్థప్రసాదాలు భక్తులు తీసుకున్నారు.వీరితో పాటు ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి, సామల అజయ్ రెడ్డి, గడ్డంపల్లి వినయ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు....

## జనగామలో ఘనంగా 394 చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు....

**విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్...**



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కేంద్రంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు, చత్రపతి శివాజీ మహారాజ్ 394 సంవత్సరాలు జయంతి ఉత్సవాలను స్థానిక శివాజీ చౌక్ జనగామ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక సంస్థలు కుల సంఘాలు ఆరె కుల సంఘం , విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, హిందూ వాహిని, ఆర్ఎస్ఎస్ విద్యార్థి పరిషత్, అన్ని రాజకీయ పార్టీల ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శివాజీ పరివార్ మరియు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్ మాట్లాడుతూ యువత చత్రపతి శివాజీ ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగితే సమాజం మంచి సమాజం నిర్మాణం అవుతుందని మహిళలకు శివాజీ ఇచ్చిన గౌరవం గుర్తు చేసుకుంటే మహిళలపై అఘాయిత్యాలే జరగదని



అన్నారు ఈ కార్యక్రమంలో విహెచ్పి నాయకులు మంచాల రవీందర్ రంగా నర్సింగరావు గోనేల రమేష్, ఆర్ఎస్ఎస్ నాయకులు మేక బాల సిద్ధయ్య సత్యం అల్వాల రవి, ఆరె కుల సంఘ నాయకులు చక్రధర్ ప్రభాకర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై పెండింగ్ ఫారాలను పరిష్కరించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**



ఓటరు జాబితాపై వచ్చిన, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల పారాలను పరిశీలించి పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సోమవారం అయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతివారం తప్పనిసరిగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించాలని, థర్డ్ జెండర్, మహిళలు, 18 -19 సంవత్సరాలు వయసు వారి ని ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. అంతేకాక రెండు కిలోమీటర్లకు మించి పోలింగ్ కేంద్రాలు ఉన్నచోట ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన, పోస్టల్ బ్యాలెట్ ముద్రణ, ఓటరు జాబితాలో చనిపోయిన ఓటర్లు, డబుల్ ఓటర్లను తొలగించడం, ప్రతిరోజు ఓటరు జాబితాపై నివేదిక సమర్పించడం, తదితర అంశాలపై సూచనలు ఇచ్చారు అడిషనల్ సీఈవో సర్ఫసరాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదుపై అప్లోడ్ చేసిన డాక్యుమెంట్ లు సరిగా లేనట్లయితే దరఖాస్తులు తిరస్కరించబడతాయని, ఓటరు నమోదు విషయంలో నిబంధనలను తు. చ తప్పకుండా పాటించాలని అన్నారు. ఎం ఎల్ సి ఓటరు నమోదు ప్రక్రియను జాగ్రత్తగా పారదర్శకంగా నిర్వహించాలని,ఎక్కడైనా డబుల్ అప్లికేషన్లు ఉన్నట్లైతే ముందుగా వచ్చిన దరఖాస్తులు పరిశీలించి తప్పు ఉన్న దానిని తీసివేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి హరిచందన దాసరి ,ఆర్డీవోలు రవి, దామోదర్, శ్రీరాములు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



# గొర్రెల షెడ్ ను పరిశీలించిన మాజీ ఉప ముఖ్యమంత్రి

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**



కొంపెల్లి గ్రామంలో గొర్రెల షెడ్డును తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మహమ్మద్ అలీ పరిశీలించారు గొర్రెల పెంపకానికి గ్రామానికి చెందిన డోకూరి శ్రీనివాస్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు ఉప ముఖ్యమంత్రి ఆలీ కూడా గొర్రెల మేకల షెడ్లను తాను నిర్వహిస్తున్నానని కావున కొంపెల్లి గ్రామంలో ఎలా పోషణ ఎదుగుదల కు సంబంధించి గ్రోతి విషయాలను అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట గ్రామ శాఖ టిఆర్ఎస్ అధ్యక్షులు బోయపర్తి సురేందర్, డోకూరి వేణుగోపాల్ రెడ్డి, ముగుదాల వసంత గౌడ్, సైదులు, నరసింహ తదితరులు ఉన్నారు.

# నాంపల్లి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ జలంధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయ బృందం



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో నాంపల్లి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జలంధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం స్థానిక పాత్రికేయ బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సీఐ జలంధర్ రెడ్డి కి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతలకు ప్రతి ఒక్కరు. సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గాదేపాక రవీందర్, ఊరుపక్క వెంకటయ్య, పూదరి సైదులు, మంగి మహేష్, కాటిక సైదులు, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడండి....





## ప్రజావాణిలో డిప్యూటీ కలెక్టర్ రోహిత్ సింగ్ కు వినతి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన మేకల బిక్షపతి ఆధ్వర్యంలో చిన్న రామంచర్ల రెవెన్యూ పరిధిలో 5 ఎకరాల 16 గుంటల భూమి అసైన్డ్ భూమిని గతంలో పేదలకు ఇచ్చారని ఇట్టి భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించారని దీని గురించి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజావాణిలో డిప్యూటీ కలెక్టర్ రోహిత్ సింగ్ కి వినతిపత్రం అందజేశారు.

# ఎండిపోతున్న వరి పంటను కాపాడాలి

## రైతు సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షులు బంటు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో బోరు బావుల కింద ఎండిపోయిన పొలాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు పరిశీలించి మాట్లాడుతూ యాసంగి బోర్ల లో బావులలో డిసెంబర్ జనవరిలో సాగునీరు ఆశాజనకంగా ఉండటంలో రైతులు వరి నాట్లు పెట్టినారు రైతులు వర్షం ఏమైనా పడదా పావులలో బోర్లలో నీళ్లు రావా అని ఆకాశం వైపు చూస్తా ఉన్నారు ఇవాళ భూగర్భ జలాలు పూర్తిస్థాయిలో తగ్గటం వలన బావులలో నీరు చుక్క లేదు బోర్లలో అడుగంటకపోయి బోరు పోసే పరిస్థితి లేదు ఇవాళ రైతులు పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదు ఇప్పుడు మేము చూస్తున్న పొలం పొట్ట దశలో వెండి పోయినది రైతులు ఏం చేయాలో తెలియని పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచినచేసి ఒక 10 రోజులపాటు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా తడకమళ్ళ లాకు లా వరకు అన్ని కాలువలకు నీరు వదిలి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ప్రజా ప్రతినిధుల మీద ఉందన్నారు సాగునీరు వదలని పక్షంలో ప్రభుత్వ అధికారులు అన్ని గ్రామాలు తిరిగి నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలన చేసి రైతులు పెట్టిన పెట్టుబడి ఇవ్వాలని వారన్నారు. కొన్ని ప్రాంతాలలో కౌలు రైతులు కౌలు చేసి పూర్తిస్థాయిలో పెట్టుబడి పెట్టి ఎండిపోయే పరిస్థితి ఉన్నదని ఆ రైతులు ఏం చేయాలో తెలియడం లేదన్నారు ప్రభుత్వ అధికారులు కౌలు కు పొలాలు చేసి నష్టపోయిన రైతులను గుర్తించి వారికి కూడా నష్ట పరిహార ఇవ్వాలని వారన్నారు లేనిపక్షంలో రైతులను సమీకరణ చేసి రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో నష్టపోయిన రైతులు, రైతు సంఘం నాయకులు గువ్వల వెంకటయ్య, అప్పనబోయిన పురుషోత్తం, ఆకిటి రామస్వామి, గువ్వల అంజయ్య, గువ్వల మట్టయ్య దుండిగాల వెంకటయ్య, డి వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.



# వెల్లంకికి విశిష్ట పేరునిచ్చిన విఠలాచార్యులు..గవర్నర్ తమిళి సై

## రాజ్ భవన్ నే ఊరికి తెచ్చారు...

- కూరెళ్ల గ్రంథాలయం ప్రారంభం
- ఆయన ముందు మనం చిన్న మనుషులం
- ఢిల్లీకి చేరిన మారుమూల గ్రామం
- ఈ కార్యక్రమం కోసమే ఇక్కడికి వచ్చా....హాజరవ్వడం సంతోషకరం
- సుమారు రూ.11లక్షల నిధుల మంజూరు....ప్రోసిడింగ్ అందజేత
- గ్రంథాలయానికి 8500 పుస్తకాలు, 1000 నోట్ బుక్స్ అందజేత









**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయాల ద్వారా రాబోయే తరాలకు పుస్తకాలను అందించడం చాలా గొప్ప విషయమని రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందరా రాజన్ అన్నారు. సోమవారం నాడు రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఆచార్య కూరెళ్ల గ్రంథాలయ భవనాన్ని రాష్ట్ర గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ చాలా పనులలో ఉన్నా కూడా గ్రంథాలయాన్ని ప్రారంభించాలని వచ్చానని, మహానుభావుడు ఆచార్య కూరెళ్ల ను కలవడం చాలా సంతోషంగా ఉందని, అందుకు కారణం ఆయన పుస్తక పఠనం









కోసం చేస్తున్న పనులని, పుస్తకాలు మంచి ప్రపంచాన్ని సృష్టిస్తాయని, మంచి స్థానం కల్పిస్తాయని, వెల్లంకి గ్రామానికి రాజ్ భవనే వచ్చిందని అన్నారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ఎల్లంకి గ్రామాన్ని, ఆచార్య కూరెళ్ల గ్రంథాలయాన్ని ప్రస్తావించడం పట్ల ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. యువత పోటీ పరీక్షలకు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెల్లంకి ఒక ప్రత్యేక స్థానం సంపాదించిందని, ఆచార్య కూరెళ్ల ప్రతి ఒక్కరికి రోల్ మోడల్ అని, చదవడం కోసం వారు గ్రంథాలయాలకు చేస్తున్న సేవల పట్ల, రాబోయే తరాలకు వారు అందిస్తున్న పుస్తకాల పట్ల వారికి నేను శాల్యూట్ చేస్తున్నానని అన్నారు.రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కోనూరు లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ గ్రంథాలయాల పట్ల ఎంతో శ్రద్ధ కనబరుస్తారని, కూరెళ్ల గ్రంథాలయానికి 8500 పుస్తకాలు, 1000 నోటు బుక్కులు అందజేస్తున్నారని తెలిపారు. గ్రంథాలయానికి మంజూరు చేసిన చేసిన రూ.10 లక్షల 63 వేల 470 రూపాయల శాంక్షన్ ప్రొసీడింగ్స్ రాష్ట్ర గవర్నర్ కూరెళ్ల విఠలాచార్యకు అందజేశారు. ఈ సందర్భంగా కూరెళ్ల విఠలాచార్య కుటుంబ సభ్యులు రాష్ట్ర గవర్నరును సన్మానించారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్, గవర్నర్ సెక్రెటరీ సురేంద్రమోహన్, జిల్లా కలెక్టర్ హనుమంతుకే జెండగే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, డిసిపి, ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహశీల్దార్ లాల్ బహుదూర్, ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్, కవులు, రచయితలు సాహిత్య ప్రియులు, ప్రజలు, మెడికల్ సిబ్బంది, తదితర శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# పెను ప్రమాదం నుంచి బయపడ్డ నేషనల్‌క్రష్..

ఈ రోజు మేం మృత్యువు నుంచి తప్పించుకున్నాం' అంటూ హీరోయిన్ శ్రద్ధాదాస్‌తో కలిసి దిగిన ఓ ఫొటోను తన ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది నేషనల్ క్రష్ రష్మిక. ఈ పోస్ట్ చూసిన ఆమె అభిమానులందరూ కంగారు పడిపోయారు. ఇక అసలు విషయంలోకి వెళ్తే.. ఇటీవల ముంబయ్ నుంచి హైదరాబాద్ విమానం ప్రయాణం చేసింది ఈ అందాలభామ. ఈ ప్రయాణంలోనే పెను ప్రమాదం నుంచి తప్పించుకుంది. ముంబయి నుంచి టేకాఫ్ అయిన 30 నిమిషాలకే రష్మిక ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దాంతో పైలెట్ చాకచక్యంగా విమానాన్ని ముంబయ్‌లోనే అత్యవసర ల్యాండింగ్ చేశాడు. దీంతో ప్రయాణంలోని వారంతా ఊపిరిపీల్చుకున్నారు. ఈ విమానంలో రష్మికతోపాటు మరో కథానాయిక శ్రద్ధాదాస్ కూడా ప్రయాణిస్తుండటం విశేషం. ఈ భయానక అనుభవాన్ని తన ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది రష్మిక. ఇక రష్మిక కెరీర్ విషయానికొస్తే.. ఇటు టాలీవుడ్, అటు బాలీవుడ్ సినిమాలతో ఆమె బిజీబిజీ. 'పుష్ప2', రెయిన్‌బో, ది గర్ల్‌ఫ్రెండ్, చావా ప్రస్తుతం ఆమె చేతిలోవున్న సినిమాలు.



# మాఫియాను చెండాడే

అటు రాజకీయాలు.. ఇటు సినిమాలు.. జోడు ఎడ్ల సవారీ చేస్తున్నారు పవన్‌కల్యాణ్. సుజిత్ దర్శకత్వంలో ఆయన నటిస్తున్న 'ఓజీ' చిత్రం ఈ ఏడాది సెప్టెంబర్‌లో విడుదల కానుంది. ఈ సినిమా కథ విషయంలో ఆసక్తికరమైన అప్‌డేట్ ఒకటి సోషల్ మీడియాలో వినిపిస్తున్నది. ఇందులో పవన్ మాఫియా డాన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. కథ రీత్యా భయంకరమైన మాఫియా డాన్ అయిన పవన్‌కల్యాణ్, కొన్ని కారణాలవల్ల పదేళ్లపాటు మాఫియాకు దూరంగా ఉంటాడట. అనూహ్యంగా పదేళ్ల విరామం తర్వాత మళ్లీ మాఫియాపై విరుచుకు పడి, శత్రుమూక అంతు చూస్తాడట. ఇదే ఈ సినిమా ప్రధాన ఇతివృత్తమని టాక్ నడుస్తున్నది. మరి అందులో నిజం ఎంతుందో తెలియాలంటే సెప్టెంబర్ దాకా ఆగాల్సిందే. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రకాశ్‌రాజ్, అర్జున్ దాస్, షాన్ కక్కర్, హరీశ్ ఉత్తమన్, అభిమన్యుసింగ్, అజయ్‌ఘోష్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రాన్ని డీవీవీ దానయ్య నిర్మిస్తున్న విషయం తెలిసిందే.



# విజువల్ వండర్ ఇంద్రాణి..

యానీయా భరద్వాజ్, కబీర్ దుహాన్‌సింగ్ ప్రధానపాత్రధారులుగా రూపొందుతోన్న చిత్రం 'ఇంద్రాణి'. స్టెఫన్ పల్లం దర్శకుడు. స్టాన్లీ సుమన్‌బాబు నిర్మాత. ఈ మూవీ ట్రైలర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. అగ్ర సంగీత దర్శకుడు మణిశర్మ, నిర్మాత అనిల్‌సుంకర ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేశారు. చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. 'కథపై నమ్మకంతో ఈ సినిమా నిర్మించాం. వీఎఫ్‌ఎక్స్ వర్క్ కోసం ఏడాది కష్టపడ్డాం. ఈ సినిమా ట్కక్లైమాక్స్ ఊహలకు అందని స్థాయిలో ఉంటుంది. సాంకేతికంగా అన్ని విధాలుగా సినిమా బావుంటుంది. ఈ సినిమా ఇంత బాగా రావడానికి కారణం దర్శకుడే' అని నిర్మాత అన్నారు. అన్ని కమర్షియల్ హంగులతో కూడిన సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ ఇదని, రెండుగంటల నలభై నిమిషాల పాటు విజువల్ వండర్ చూసిన అనుభూతికి ప్రేక్షకులు లోనవు తారని, టైమ్ మిషన్, రోబో ఇందులో కీలక ంగా ఉంటాయని, రాబోవు యాభైఏళ్లల్లో ఇండియా ఎంత అడ్వాన్స్‌గా ఉండబోతుందో ఇందులో చూస్తారని దర్శకుడు తెలిపారు.

# థ్రిల్లింగ్ అంశాలతో ఫియర్



వేదిక లీడ్‌రోల్‌లో నటిస్తున్న థ్రిల్లర్ చిత్రం 'ఫియర్'. హరిత గోగినేని దర్శకత్వంలో ఏఆర్ అభి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది. షూటింగ్ ప్రారంభించుకుని సింగిల్ షెడ్యూల్‌లో పూర్తి చేశామని, డైరెక్టర్‌గా తొలి సినిమా అయినా క్లారిటీగా హరిత ఈ చిత్రాన్ని తెరకెక్కించారని, వేదికతోపాటు మిగతా ఆర్టిస్టులందరూ సహకరించడం వల్లే ఇంత త్వరగా సినిమా పూర్తి చేయగలిగామని, నిర్మాణానంతర కార్యక్రమాలు కూడా త్వరలోనే పూర్తి చేసి థియేటర్లలో సినిమాను విడుదల చేస్తామని నిర్మాత తెలిపారు. అరవింద్‌కృష్ణ, జె.పి, పవిత్రలోకేశ్, అనీష్ కురువిల్ల, సాయాజి షిండే, సత్యకృష్ణ, తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఐ ఆండ్రూ, సంగీతం: అనూప్ రూబెన్స్, సహనిర్మాతలు: సుజాతరెడ్డి, సామ సురేందర్‌రెడ్డి,



# సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటీ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో నడుస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కూసుమంచిలో జరిగిన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని సంత్ సేవాలాలల్ మహరాజు చిత్రపటానికి పూలమాల వేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ 285 వ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. చిన్నతనం నుండే సేవాగుణం అలవర్చుకొని నలుగురికి సహాయపడేవారన్నారు. లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చారని 10 కోట్ల బంజారా ప్రజలు ఎక్కడ్కెనా ఒకే రకంగా మాట్లాడుకోగలుగుతున్నారన్నారు. తమ కట్టుబాట్లు ఆచార వ్యవహారాలు విలక్షణమైన దుస్తులు ఆభరణాలతో బంజరాలు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నారని మంత్రి తెలిపారు. సంత్ సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని మానవ హింస మధ్యం ధూమపానం లాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారన్నారు. సామాన్యునిగా పుట్టి





అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సంత్ సేవాలాల్ అని మనిషి మనీషిగా ఎలా ఎదగాలో తెలియచెప్పారన్నారు. ఆదర్శవంతమైన ఆయన జీవితాన్ని అందరూ ఆచరించాలని ఆయన జయంతి వర్ధంతులను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యాక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జి. గణేష్ మండల ప్రత్యేక అధికారి కె. శ్రీరామ్ గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి కుసుమంచి ఖమ్మం రూరల్ తిరుమలాయ పాలెం నేలకొండపల్లి తహాశీల్దారు సురేష్ రాంప్రసాద్ రామకృష్ణ గౌరీ శంకర్ కూసుమంచి ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి ఇరిగేషన్ ఇఇ వెంకటేశ్వరరావు నాయకులు ధరావత్ రాంమూర్తి తేజావత్ భాస్కర్ జర్పుల బద్రు నరేష్ భూక్యా సురేష్ బోడా మంగిలాల్ భూక్యా చంద్రు స్థానిక ప్రజాప్రతినిధులు రాయల నాగేశ్వరరావు బాలసాని లక్ష్మినారాయణ మద్దినేని సర్ణకుమారి తదితరలు పాల్గొన్నారు.

## సామ్రాజ్య మహావీరుడు చత్రపతి శివాజీ మహారాజ్



**కోడంగల్, అక్షిత ప్రతినిధి:**

కోడంగల్ నియోజకవర్గంలోని గుండుమాల్ మండలం, బలభద్రయపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ 394వ జయంతి ఉత్సవాలు జరుపుకున్నాం. మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన. వీరుడు. యావత్ భారతం వీరాత్వానికి కొలుచుకునే ఛత్రపతి 1627లో ఫిబ్రవరి 19న మహారాష్ట్ర పూణే జిల్లాలో ఉన్న శివానిర్ కోటలో జిజియా బాయి. షాహాజీ బొంస్లె గార్ల దంపతులకు జన్మించారు. 16వ ఏటనే కత్తి పట్టి.తన యుద్ధం లో ఛత్రపతి శివాజీ బొంస్లె అనేక యుద్ధాలు చేసి. మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించాడు నేను శూద్రుడాను అని బ్రాహ్మణులూ నాకు పట్టాభిషేకం చేయకపోవడం నన్ను కలచి వేసింది ఒక బెంగాలి బ్రహ్మణుడు తన చేతిలో నాకు తిలకం దిద్దడానికి నిరాకరించి కాలితో తిలకం దిద్దడం నాకు అత్యంత ఘోరమైన అవమానం మనిషి ని మనిషిగా చూడాలి అని అన్నాడు మరియు తన సైన్యం లో 30%మంది ముస్లిం లు ఉన్నారు తన అస్థానం లో అంగారక్షకులు మెహెతర్, సిద్ది హిలాల్, నావిక దళ చీఫ్ దౌలత్ ఖాన్, ఆయుధగార అధిపతి ఇబ్రహీం ఖాన్, విదేశీ వ్యవహారాల బాద్యులు మొదలగు పరిపాలన లో ఉన్నారు అని కోడంగల్ నియోజకవర్గం అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి గౌరగళ్ళ కృష్ణ మౌర్య అన్నారు. యువకులు మహనీయుల మార్గంలో నడువాలి వ్యాసనాలకు దూరంగా ఉండాలి అని రాఘవేందర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమం లో గౌరగళ్ళ కృష్ణ మౌర్య , రాఘవేందర్ గౌడ్ , ప్రధానోపాధ్యాయులు విష్ణు చారి ,తిప్పక వెంకట్రాములు గారు,ముకుందా రెడ్డి , కృష్ణ గౌడ్ గారు,మురళీధర్ రెడ్డి , బోలోనిపల్లి లక్ష్మణ్ , నారాయణ, టి రవీందర్ రెడ్డి , కావాలి రఘు గారు, వడ్డే లాలు ,ఉపాధ్యాయులు, యువత యువకులు మొదలగు వారు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులకు తెలియకుండా మ్యూటేషన్ చేసిన భూమిని రద్దు చేయాలి



**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

ఉమ్మడి కుటుంభానికి సంబందించిన భూమిని కుటుంబ సభ్యులకు తెలియకుండా ఒకరిపైన మ్యూటేషన్ చేసిన భూమిని రద్దు చేయాలని పిండిగా ఏలియా, పిండిగా రవీందర్ కోరారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లా కలెక్టర్ యస్. వెంకటరావు కు ఫిర్యాదు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ చివ్వెంల మండలం కుడకుడకు చెందిన రాజరత్నంకు పిండిగ ఏలియా, మనోహర్, రవీందర్, అశోక్, కోడిరెక్క స్వరూప ఐదుగురు సంతానం ఉండగా కుడ కుడ రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 127/ఇ లో ఎ.0-27 గుంటల భూమిని తహాశీల్దార్ తో కుమ్మక్కై రెండవవాడైన పిండిగ మనోహర్ పేరున పట్టా చేయించుకున్నట్లు తెలిపారు. సదరు భూమిని ఎలాంటి సమాచారం లేకుండా, ఎలాంటి ఇంటిమేషన్ ఇవ్వకుండా మ్యూటేషన్ చేశారని అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన దానిని రద్దు చేసి, సరైన పేపర్లు లేకుండా, డబ్బులు తీసుకొని మ్యూటేషన్ చేసిన తహాశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## హెూంగార్డులు పోలీస్ వ్యవస్థకు మంచి పేరు తీసుకురావాలి..డిఎస్పీ రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

పోలీసు వ్యవస్థకు హెూమ్ గార్డులు మంచి పేరు తీసుకురావాలని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు అన్నారు. మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజన్ కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఎస్పి రాజశేఖర్ రాజుని సోమవారం మిర్యాలగూడ సబ్ డివిజన్ తరుపున మిర్యాలగూడ హెూమ్ గార్డ్స్ కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ హెూమ్ గార్డుల విధి నిర్వహణల పాత్ర చాల కీలకమైనదని హెూమ్ గార్డ్స్ పోలీస్ వ్యవస్థకు మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. విధినిర్వహణలో అలసత్వం వహించవద్దని ఏలాంటి సమస్య వచ్చినా నేరుగా సార్ ను కలవ వచ్చని తెలిపారు. కార్యక్రమంలో కోడిరెక్క. కిరణ్. యాదగిరి, నాగేందర్, రమణ, అనిల్, సర్దార్, హాజిబాబాలు పాల్గొన్నారు.

## అర్హులంతా విశ్వకర్మకు నమోదు చేసుకోవాలి... కలెక్టర్ హరి చందన








**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద అర్హులైన వృత్తుల వారందరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో ప్రదాన మంత్రి విశ్వకర్మ పథకంపై జిల్లా పరిశ్రమల శాఖ నిర్వహించిన ఒక రోజు సెమినార్,అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పథకం మంచి ఉపయోగక రమైనదని, ముఖ్యంగా కులవృత్తి చేసుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకం కింద కేవలం 5 శాతం తక్కువ వడ్డీకి రుణం పొందవచ్చని, సబ్సిడీ సైతం ఉంటుందని, వివిధ వృత్తులు చేసుకునే వారికి శిక్షణ ఇవ్వడం ,మార్కెటింగ్ తో పాటు, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇదివరకే కులవృత్తి చేసుకునేవారు వారి వృత్తిలో నిరంతరం కొనసాగడమే కాకుండా వారి నైపుణ్యాలను ఇంకా పెంపొందించుకోవచ్చని అన్నారు. ఇప్పటివరకు ఈ పథకం కింద జిల్లాలో సుమారు 11,000 మంది నమోదు చేసుకున్నారని, జిల్లా, మండలం, గ్రామీణ స్థాయిలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. నల్గొండ జిల్లాలో టెక్స్ టైల్ కు మంచి అవకాశం ఉన్నందున దానిపై నేత కార్మికులు దృష్టి సారించవచ్చని అన్నారు. మొదటిసారి లక్ష రూపాయల వరకుఎలాంటి గ్యారెంటీ లేకుండా రుణం పొందవచ్చని,తీసుకున్న రుణాన్ని సక్రమంగా చెల్లిస్తే తిరిగి ఎక్కువ మొత్తంలో రుణం తీసుకొనే అవకాశం ఉందని, అందువల్ల అర్హులైన వృత్తుల వారందరూ ఈ పథకం కింద నమోదు చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి నమోదు చేసుకోవాలని చెప్పారు. జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, ఎం ఎస్ ఎం ఈ కో-ఆర్డినేటర్ నవీన్ ,మెప్మా పీడీ కరుణాకర్, మహిళాశిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, 18 కులవృత్తుల సంఘాల అధ్యక్షులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## సంక్షేమ బాలికల గురుకుల హాస్టల్ విద్యార్థినీల మరణాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి.



**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

గత 20 రోజుల లోనే భువనగిరి యాదాద్రి, సూర్యాపేట జిల్లాలో వరసగా నలుగురు విద్యార్థులు మరణించటం చాలా బాధాకరమనీ, విద్యార్థినిల మరణాలపై రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్పందించకపోవడం విచారకరమని,విద్యార్థిని మరణాల పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్రముఖ న్యాయవాది, మాలమహానాడు తెలంగాణ రాష్ట్రకమిటీ అధ్యక్షులు తల్లమల్ల హసేన్, %ఖవూూ% సూర్యాపేట ప్రధాన కార్యదర్శి కోట గోపి, %వీ౯ూ% రాష్ట్ర నాయకులు బోడ శ్రీరాములు అన్నారులిగురుకుల పాఠశాల విద్యార్థినుల మరణాలపై సమగ్ర విచారణ జరిపి, వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరణించిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని,ఆయా కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి హాస్టల్ లోవిద్యార్థులకు సైక్రాటిక్ డాక్టర్ గారితో కౌన్సిలింగ్ నిర్వహించాలని, జిల్లా కలెక్టర్ గారు హాస్టల్స్ సందర్శించి సమస్యలు తెలుసు కోవాలన్నారు. ప్రతి హాస్టల్ లో నెలలో ఒక రోజు లీగల్ ఎయిడ్ న్యాయ సేవ సంస్థ న్యాయ మూర్తులచే న్యాయ విజ్ఞాన సెమినార్ నిర్వహించాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆపాఠశాలను సందర్శించాలని అన్నారు. ఈకార్యక్రమంలో రామకృష్ణ, మల్లేష్,ఎడ్ల కళ్యాణ్,కెవిపిఎస్ జిల్లా నాయకులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాల సాధనకు కృషి

### పాఠశాలల ఆకస్మిక తనిఖీ

### విద్యాశాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం



**కోదాడ, అక్షిత ప్రతినిధి :**

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యాశాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం ఆదేశించారు. సోమవారం కోదాడ పట్టణంలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోదాడ బాలుర, కోదాడ బాలికల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, విద్యావిధానం, పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్న తీరు తదితర అం శాలపై ఆరా తీశారు. రానున్న పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మి, సూర్యా పేట, నల్గొండ డిఈఓలు కే. అశోక్, బిక్షపతి, శ్రావణ్, మండల విద్యాశాఖాధికారి సలీం షరీఫ్ తదితరులున్నారు. బుర్ర వెంకటేశం ను మండల విద్యాశాఖాధికారి సలీం షరీఫ్ శాలువాతో సత్కరించారు. అనంతరం సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు.



## శేరిలింగంపల్లి నూతన ఎం.ఆర్.ఓ కు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల శుభాకాంక్షలు...



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**

నూతనంగా నియమితులైన శేరిలింగంపల్లి ఎం.ఆర్.ఓ వెంకారెడ్డి ని శేరిలింగంపల్లి యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నాయకులు మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ శేరిలింగంపల్లి అధ్యక్షులు సౌందర్య రాజన్ యువజన కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి దుర్గం శ్రీహరి గౌడ్ ప్రధాన కార్యదర్శిలు సాయి కిషోర్ ముదిరాజ్ మందుల సైదులు పాల్గొని మొక్క అందించి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీ వద్దిరాజును సత్కరించిన ఎర్రబెల్లి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర- విజయలక్ష్మీ దంపతులను శాలువాతో సత్కరించారు. ఎర్రబెల్లి సోమవారం మధ్యాహ్నం తన సన్నిహితులు రవీందర్ రెడ్డితో కలిసి బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసానికి విచ్చేసి వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, సంఘం ప్రముఖులు ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు, సన్నిహిత మిత్రులు ఉప్పల



వెంకటరమణ,ఎద్మ సమ్మిరెడ్డి, సదా విజయ్ కుమార్, సినీ నటులు విజయ్ శంకర్, సాయి కిశోర్, పాల్వంచకు చెందిన ఐ.రవికుమార్, బోడేపూడి మురళి, వేములవాడకు చెందిన వంశీకృష్ణ, కార్తీక్ తదితరులు ఎంపీ రవిచంద్రకు శుభాకాంక్షలు చెప్పారు.కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి,సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ శ్రీమతి.సునీత రెడ్డి,నల్ల సంజీవ రెడ్డి,వీరేందర్ గౌడ్,కాలనీ అధ్యక్షులు సుందర్,గౌస్,కృష్ణ రెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి,పర్వత రెడ్డి,ప్రేమ్ కుమార్,కిరణ్ బాబు,కృష్ణంరాజు,రంగయ్య,వీరా రెడ్డి,రాఘవులు,ఈశ్వర్ రెడ్డి,హేమాద్రి మరియు కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

## ఆర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలి



వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 20 ఫిబ్రవరి 2024

పేజీలు : 8


# ఖాకీ నీడన ఇసుక దందా !



- పట్టుకుంటుండ్రు వదిలేస్తుండ్రు !!
- వింటే సరి లేకుంటే వేటే
- నిత్యం 20 ట్రాక్టర్లతో అక్రమ రవాణ







అక్షిత న్యూస్, మాడ్గులపల్లి :

ఖాకీ నీడలోనే ఇసుక దందా. కళ్లెం వేయాల్సిన ఖాకీ నీడల్లోనే ఇసుక దందా రాజ్యమేలుతుంది. అడ్డుకట్ట వేసే అధికారులే అక్రమ దందాకు తలుపులు బార్లా తెరలేపారు. నీకింత ... నాకింత అన్న తరహాలో అధికారులు...ప్రజాప్రతినిధులు ఒక్కటై అందినకాడికి దండుకుని ఇసుక దందాను సాగిస్తుండ్రు. అక్రమ ఇసుక దందాకు అడ్డు అదుపులేకుండా పోయింది.

వార్త 2లో



## ఘనంగా అయ్యప్ప స్వామి దేవాలయం 21వ వార్షికోత్సవం

వార్త 8లో



## ప్రభుత్వం - ప్రజలకు మధ్య వారధిలు పత్రికలే

వార్త 8లో

## పోలీస్ కమిషనర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం రూరల్ ట్రాఫిక్ ఏసీపీలు

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం రూరల్ ఏసీపీగా భాధ్యతలు స్వీకరిం



చిన బి తిరుపతిరెడ్డి.ట్రాఫిక్ ఏసీపీగా భాధ్యతలు స్వీకరించిన బి శ్రీనివాసులు సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నల్గొండ, అక్షిత ప్రతినిధి :

ఈ నెల 26వ తేదిన ఉదయం 9 గంటలకు.. నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన టాస్క్ మరియు తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ కౌన్సిల్ సహకారంతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఇవ్వాల బంజరాహిల్స్‌లోని...మిగతా 2లో



## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

వార్త 8లో

# ఖాకీ నీడన ఇసుక దందా !

### పట్టుకుంటుండ్రు
### వదిలేస్తుండ్రు !!
### వింటే సరి లేకుంటే వేటే
### నిత్యం 20 ట్రాక్టర్లతో అక్రమ రవాణ

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి :**

ఖాకీ నీడలోనే ఇసుక దందా. కళ్లెం వేయాల్సిన ఖాకీ నీడల్లోనే ఇసుక దందా రాజ్యమేలుతుంది. అడ్డుకట్ట వేసే అధికారులే అక్రమ దందాకు తలుపులు బార్లా తెరలేపారు. నీకింత ... నాకింత అన్న తరహాలో అధికారులు...ప్రజాప్రతినిధులు ఒక్కటై అందినకాడికి దండుకుని ఇసుక దందాను సాగిస్తుండ్రు. అక్రమ ఇసుక దందాకు అడ్డు అదుపులేకుండా పోయింది. అధికారుల కనుసన్నల్లోనే ఇసుక దందా సాగుతుంది.పట్టుకుంటుండ్రు వదిలేస్తుండ్రు. ఏవైనా ఫిర్యాదులు వస్తే...

**పోలీసులు రాత్రివేళలో**

పట్టుకుని తెల్లారేసరికి వదిలివేస్తు%శీ%డ్రు.నిర్మాణ రంగం ఊపందుకోవడంతో ఇసుక ధరలకు రెక్కలొచ్చాయి. ఇసుక అవసరాలను పరిగణలోకి తీసుకుని దళారులు ఇసుక దందాకు తెరలేపారు. అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్టవేసేందుకు అధికార యంత్రాంగం సాండ్ పాలసీని ప్రవేశపెట్టింది. మూసీనది పరివాహక



ప్రాంతంలోని పాలేరు వాగును ఆనుకుని ఉన్న రావులవెంట నుంచి మాడ్గులపల్లికి నిత్యం పదుల సంఖ్య నుంచి వందలాది ట్రాక్టర్లలో అక్రమ ఇసుక రవాణ సాగిస్తుండ్రు. ఇక వివరాల్లోకివెళితే.. .మాడ్గులపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఇసుక అవసరాల రీత్యా ఇసుక అక్రమ తరలింపునకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. అధికార యంత్రాంగం స్యా%శీ%డ్ పాలసీని



రూపొందించి తగిన విధి విధానాలను రూపొందించింది. ఆ పాలసీల్లో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకుని అక్రమ ఇసుక దందాను నిర్విఘ్నంగా సాగిస్తుండ్రు. పర్మిషన్ ఒక్కటి తీసుకుని పది నుంచి ఇరవై ట్రాక్టర్లలో రవాణ సాగిస్తూ అక్రమ దందా సాగిస్తున్న పరిస్థితి. మాడుగులపల్లి మండలంలో ఇసుక అక్రమ తరలింపునకు అడ్డులేకుండా పోతోంది. నిర్మాణ రంగం ఊపు మీద ఉండటంతో ఇసుక ధరలు భారీగా పెరిగాయి. దీన్ని ఆసరాగా చేసుకుంటున్న అక్రమార్కులు దానిని యథేచ్ఛగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక దందాకు చెక్ పెట్టేందుకు కొన్నేళ్ల క్రితం జిల్లా అధికార యంత్రాంగం సాండ్ ట్యాక్సీ పాలసీని ప్రవేశపెట్టింది ఇందులో భాగంగా ఎంపిక చేసిన ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక కావాలనుకునే వారు మీ సేవల్లో సాండ్ ట్యాక్సీని బుక్ చేసుకుంటే, నేరుగా ఇంటి వద్దకు ఇసుక తెచ్చేవారు. కొన్నాళ్లపాటు ఈ పాలసీ






చాలా బాగా నడిచింది. ఈ మధ్యకాలంలో మాత్రం అక్రమంగా ఇసుక తరలించాలనుకునే వారికి అధికారులు కూడా చెక్ పెట్టారు. అయితే ప్రభుత్వ పనుల పేరుతో అనుమతుల మాటున కొందరు ప్రజాప్రతినిధులు ఇసుక దందాకు తెరలేపారు. ఆయా ప్రాంతాల్లో ఇసుక తరలించే వారిని బృందాలుగా చేసుకుని, ఇసుకను తోడేస్తున్నారు. అనుమతుల పేరుతో ఒక్క ట్రిప్పు ప్రభుత్వ పనికి పోతే, మిగతా ఇసుకట్రిప్పులు బయట మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. శాండ్ ట్యాక్సీ పాలసీలో ఇసుక కొంత ఆలస్యంగా వస్తున్న కారణంగా కూడా చాలామంది అక్రమార్కుల వద్దనే ఇసుకను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా మాడుగులపల్లి, వేములపల్లి మండలాల పరిధిలోని పాలేరు, మూసీ వాగులో లభ్యమయ్యే ఇసుకను అక్రమార్కులు తరలిస్తున్నారు. పదుల సంఖ్యలో ట్రాక్టర్ల సాయంతో అధికారుల కళ్ల ముందే ఇసుక తరలిస్తున్నా, తూతూ మంత్రంగానే చర్యలు తీసుకుంటున్నారు. రావులపెంట నుండి నిత్యం పదుల సంఖ్యలో మాడుగులపల్లి మండలంలో పలు గ్రామాలకు 4వేల నుండి 6వేల రూపాయల చొప్పున విక్రయిస్తున్నారు.ఆగామోత్కూర్ పాలేరు వాగు నుండి ఇసుక తోడేస్తున్నారని పలుమార్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని రైతులు వాపోతున్నారు. వాగు పరివాహ ప్రాంత రైతులకు చెందిన మోటర్లను రాత్రి వేళల్లో దొంగిలిస్తున్నారని, గొడవలు పెట్టుకుని మరి ట్రాక్టర్లు పట్టిస్తే వాటిని అధికార పార్టీ నాయకులు మేము ఎమ్మెల్యే అనుచరులం ట్రాక్టర్లు వదిలేయాలంటూ చెప్తున్నట్టు సమాచారం. ఇక చేసేది ఏమిలేక పోలీసులు సైతం మిన్నకుండి పోతున్నారనిరైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా పోలీస్ స్టేషన్ ముందు నుంచే అక్రమ రవాణా జరుగుతున్న పట్టించుకోవడం లేదని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోక పోవడంలో మర్మమెంటో అర్థం కావడం లేదు. అక్రమ రవాణానునియంత్రించేందుకు నిర్దిష్టమైన ప్రణాళికలు అమలు చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. స్థానిక ప్రజా ప్రతినిధులకు ఇందులో వాటా ఉండటం, పోలీసుల ద్వారా మేనేజ్ చేయడం పరిపాటిగా మారిందని చెప్పొచ్చు. ఉన్నతాధికారులు చూసిచూడనట్లు వ్యవహరించాలని మౌఖిక ఆదేశాలు ఇస్తుండటంతో కిందిస్థాయి సిబ్బంది ఇసుక తరలింపు కేంద్రాల వద్దకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఇది ఇలా ఉండగా గత రెండు రోజుల నుంచి మాడుగులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ సిబ్బంది ఇసుక వాగులోకి వెళ్లి దొరికిన ట్రాక్టర్లను వదిలేసారని సమాచారం. గంద్రవానిగూడెంలో రావుల పెంటకు సంబంధించిన రెండు ట్రాక్టర్లు దొరికినా కూడా పైఅధికారుల ఆదేశానుసారంగా వదిలేసారని విశ్వసనీయమైన సమాచారం. ఇసుక ట్రాక్టర్లపై అధికారులు ఆదేశాలు ఇచ్చి ఎక్కడికక్కడ కేసులు చేస్తే గాని ప్రభుత్వ సొమ్ముకు గండి పడకుండా ఉంటుంది. అక్రమ ఇసుక దందాకు కళ్లెం పడుతుందో లేదో వేచి చూడాల్సిందే.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి





(మొదటి పేజీ తరువాయి)

మంత్రుల నివాస సముదాయంలో ఆయన విడుదల చేశారు. అనంతరం మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. నల్గొండలో ప్రతీ యువతీ, యువకుడికి ఉద్యోగ ఉపాధి కలిగించేలా కృషి చేస్తానని తెలిపారు. అందుకోసం ప్రతీరోజు వివిధ సంస్థల తో సమావేశాలు జరుపుతూ.. నిజమైన సంస్థల్ని గుర్తిస్తున్నామని, వాటిలో ఉన్న ఉద్యోగ ఖాళీలను గుర్తించి జాబ్ మేళాను నిర్వహిస్తున్నా మని తెలిపారు. రాబోయే రోజుల్లో ఏర్పాటు చేయబోయే నల్గొండ స్కిల్ సెంటర్ ద్వారా ఒక్కో సెషన్ లో పదివేల మందికి ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగ కల్పన చేస్తామని మంత్రి కోమటిరెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి,టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా, సిఎఫ్ఎమ్సీ సీఈఓ సత్యనారాయణ, ప్లేస్ మెంట్ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరి పండేనా...?

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

నంగునూర్ మండలంలో గత ఐదు సంవత్సరాల నుంచి చాలామంది రైతులు వరి సాగులో ముందంజ లోకి వచ్చారు. పోయిన వానకాలం సన్న వడ్లు కాకుండా దొడ్డు రకం వడ్లు 70,000 వెయ్యిల క్వింటలపైనే మండలంలోని రైతులు



పండించారు. కానీ ఈ యాసంగి వడ్ల గింజలు కల్లం ఓచ్చే వరకు కూడా ఆశ లేదని మండలంలోని కొంతమంది రైతులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. రైతులు వరికి ఎన్నో పురుగుల మందులు కొట్టినప్పటికిని వరి కి రోగం అనేది పోతలేదన్నారు. మందులు కొట్టి కొట్టి రైతులు అప్పు ల పాలె తప్ప వరి పైన ఆశ వదులుకుంటున్నారు. ఇప్పటికీ మొదట వేసిన వరి పాడైపోయి రెండోసారి వేసిన వేసిన రైతులు అధిక సంఖ్యలోనే ఉన్నారు. వరి కి ఈసారి ఎందుకు రోగాల బారిన పడుతుందో రైతుల ఆందోళన చెందుతున్నారు ఫర్టిలైజర్ నకిల విత్తనాలు నకీల లేదా వాతా వరణం సహకరించటం లేదా రైతులకు కూడా అర్థం కావటం లేదు.

# మిర్యాలగూడ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా వీరస్వామి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్గా ఎల్.వీరస్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపేటకు బదిలీపై వెళ్లారు. నారాయణపేట్ జిల్లా ఇన్చార్జి ఆర్టీవోగా పనిచేసిన వీరస్వామి బదిలీపై మిర్యాలగూడకు వచ్చారు.వీరస్వామి స్వగ్రామం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తి మండలం కుర మొద్ద గ్రామం కాగా 2012లో ఉద్యోగంలో చేరారు. ఉమ్మడి మహబూబ్ నగర్ తో పాటు రంగారెడ్డి జిల్లాలలో విధులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిబంధనల కచ్చితంగా పాటించాలన్నారు వాహనాదారులు ఇన్సూరెన్స్, పర్మినెంట్లు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు తప్ప సరిగా లైసెన్స్ పొంది ఉండాలని కోరారు. గూడ్స్ వాహనదారులు ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రభుత్వానికి పన్ను చెల్లించాలన్నారు. భద్రతాపరమైన రేడియం స్టిక్కర్లు వేయించడం, ఫిట్నెస్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్, ట్యాక్స్ కు సంబంధించిన అన్ని ధృవీకరణ పత్రాలు కచ్చితంగా వాహనంతో పాటు ఉండాలన్నారు. లైసెన్స్ కలిగిన డ్రైవర్లకు మాత్రమే వాహనాలను అప్పగించాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా లైసెన్స్, హెల్మెట్ ను కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వీరస్వామికి సిబ్బంది సాధరంగా స్వాగతం పలికారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్

## 24న సంత్ సేవాలాల్

## ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గంలో గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఈ నెల 24న అధికారికంగా నిర్వహించే విషయంపై రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో బంజారా పెద్దలు, ప్రముఖులతోఆర్డీఓ బిచెన్నయ్య అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ శ్రీ శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ గిరిజనులకే కాదు ఎంతో మంది హైందవులకు ఆరాధ్య దైవం వారి జీవితం ఎంతో మందికి ఆదర్శమన్నారు. వారి జయంతి వేడుకలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం చాలా ఆనందించదగిన విషయమని అన్నారు. అలాగే మిర్యాలగూడ నియోజకవర్గంలో ఈ నెల 24న అధికారికంగా నిర్వహించబోయే జయంతి వేడుకల్లో గిరిజన సోదరులు అధికసంఖ్యలో రాజకీయాలకతీతంగా గిరిజనుల ఐక్యతను చాటి చెప్పే విధంగా పాల్గొనాలని అన్నారు .. మన మిర్యాలగూడ నియోజకవర్గ గిరిజనుల ఐక్యత గురించి ఇక్కడ మనం నిర్వహించే శ్రీ సంత్ సేవా లాల్ జయంతి వేడుకల గురించి రాష్ట్రం మొత్తం మాట్లాడుకునేలా విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్లు, ఎంపిడిఓలు గిరిజన పెద్దలు డిసిసి అధ్యక్షుడు కే.శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు డి. స్కైలాబ్ నాయక్, సిద్ధునాయక్, నూకల వేణుగోపాల్ రెడ్డి, దామరచర్ల జడ్పిటిసి లలిత హాతీరం, అడవిదేవులపల్లి ఎంపిపి బాలాజీనాయక్, మార్కెట్ మాజీ చైర్మన్ డిచిట్టిబాబునాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు డిఎం.దశరథనాయక్, బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బి.రతన్ సింగ్, టీడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాన్యానాయక్, సిపిఐ నాయకులు డి. లింగానాయక్ నాగునాయక్, అశోక్ నాయక్, శీనునాయక్, పాండునాయక్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ స్ఫూర్తితో మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు రెండు జెండాలు ఇద్దరు ప్రధానమంత్రులు ఉండకూడదని చెప్పేసి 370 ఆర్టికల్ రద్దు చేయడం జరిగిందన్నారు.శివాజీ స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్ గౌడ్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చవా కిరణ్ మండల అధ్యక్షుడు మన్నే కృష్ణయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు కోటి హనుమంతరావు మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ జ్ఞానరత్నం కాలింగి వెంకటేశ్వర్లు నాగచారి ఉడుం కాశయ్య రామాచారి సూరిబాబు గోపి గురజాల వీరబాబు ఇస్లావత్ నాగేశ్వరావు దేవల నాయక్ బొమ్మ వెంకటేశ్వర్లు రాధాకృష్ణ వినోదు అనిల్ సురేష్ గోవిందు రాంప్రసాద్ కారంగుల మురళి స్వర్ణాకర్ జమ్ముల ప్రణీత్ రెడ్డి వెంకన్న తదితురులు పాల్గోన్నారు.



# గరిడేపల్లి నూతన ఎస్సై నీ సన్మానించిన టి ఎస్ జే ఏ ప్రెస్ క్లబ్ సభ్యులు



**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి నూతన ఎస్సై గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఈట సైదులు ను సోమవారం రోజు గరిడేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు అది మళ్ళ గోపి, తెలంగాణ స్టేట్ జర్నలిస్టుల అసోసియేషన్ సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులు, క్రైమ్ కౌంటర్ న్యూస్ గరిడేపల్లి మండలం, హుజూరునగర్ ఆర్ సి, సూర్యాపేట జిల్లా బ్యూరో అయినటువంటి బరిగెల విజయ్ కుమార్, అక్షిత పేపర్ గరిడేపల్లి మండల రిపోర్టర్ త్రిపురం లక్ష్మా రెడ్డి, విశాల భారతి గరిడేపల్లి మండల రిపోర్టర్ లక్కమళ్ళ ఉపేందర్, మన్నెం రాంరెడ్డి, కుక్కడపు గురవయ్య గౌడ్ మొదలైన వివిధ పత్రికలకు గరిడేపల్లి మండల జర్నలిస్టులుగా పని చేస్తున్న వివిధ పత్రిక ల జర్నలిస్టులు ఎస్సై ఏఎస్ఐ లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గరిడేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఈట సైదులు కి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది. ఇదే గరిడేపల్లి పోలీస్ స్టేషనులో జందారు గా విధులు నిర్వహిస్తున్న రాములు నాయక్ ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందారు. ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందిన రాములు నాయక్ నీ కూడా టి ఎస్ జే ఏ గరిడేపల్లి జర్నలిస్టులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి శాలువాలతో సన్మానం చేసిన టి ఎస్ జే ఏ జర్నలిస్టులకు ఎస్ ఐ ఈట సైదులు ఏ ఎస్ ఐ రాములు నాయక్ లు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అప్పన్న పేటలో సిసి రోడ్డు నిర్మాణ శంకుస్థాపన.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపిపి

**గరిడేపల్లి అక్షిత న్యూస్**

మండలంలోని అప్పన్నపేట గ్రామంలో సోమవారం ఎన్ఆర్జిఎన్ నిధులు 10 లక్షలతో నిర్మిస్తున్న సిసిరోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన కనీస వసతులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజావసరమైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి



పెండెం శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్రెడ్డి, మాజీ సర్పంచ్ ఎడవెల్లి చంద్రారెడ్డి, ఎంపిటిసి కడవ ఇసాక్, నందిపాటి కవిత, జానయ్య, బిక్షం, జానయ్య, బత్తిని అంజయ్య. బాలసైదులు, చిలకారెడ్డి, నర్సిరెడ్డి, మదార్, వెంకటేశ్వర్లు, పోలిశెట్టి శ్రీనివాస్, శ్రీనివాస రెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరాఠా సామ్రాజ్య మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్.ఏక్ నాథ్ దున్గే.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన మహావీరుడు యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని కూకట్ పల్లి డివిజన్ దినబంధు కాలనీలోని చౌరస్తా వద్ద సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గొందళి సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఏక్ నాథ్ దున్గే,మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ పాటిల్, శివరాజ్,బజరంగ్,పవన్,పండరి, శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, తదితరులు



# మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్.వడ్డేపల్లి రాజేశ్వర్ రావు.





**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు హిందూ బంధువులందరికీ శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శివాజీ భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేరు అని అన్నారు. ఈ పేరు వింటే హిందూ మతం పులకించిపోతుందని, మొఘలుల దాడుల నుంచి హిందూమతాన్ని రక్షించిన ఘనత ఆ మరాఠా యోధుడికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం కావాలి

## యువతలో ఐక్యమత్యం సోదరభావం ఏర్పడడానికి క్రీడలు దోహదం

## ఆరుట్లలో వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా క్రికెట్ పోటీలు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:**

సామాజిక కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం అవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆరుట్ల గ్రామంలో జరిగే శ్రీ వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యం లో నిర్వహించే క్రికెట్ పోటీల కరపత్రాన్ని యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దాసరమోని అశోక్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ పోటీల్లో గ్రామంలోని క్రీడాకారులు ప్రతి ఒక్కరు పాల్గొనాలని క్రీడల వల్ల యువత లో సేవాభావం సోదరభావం ఐక్యమత్యం ఏర్పడుతాయని అని అన్నారు. క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని కల్గుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల భాషా, దాసరామోని రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసయ్య గౌడ్, సాతిరి ఎల్లేష్, మార సురేష్ డాక్టర్ దశరథ, మాధగోని జంగయ్య, ఎన్నిద్దుల సురేష్, మాణిపాటి ,వెంకటేష్ ,చంద్రకాంత్ నాయక్ ,బుట్టి కృష్ణ, ఆమంచ కృష్ణ, రావుల యాదయ్య ,చెనమోని శంకర్ మంకు ప్రవీణ్, రావుల రాఘవ, వేదిరే సికిందర్ రెడ్డి, రావుల నాగరాజు, ధన్నే మహేష్, పంబాల శివ, జిలమోని శ్రీను, కిషోర్, రాయుడు, చీమర్ల గణేష్, పంభాల శ్రవణ్, ఇంద్రోజు సాయి, వికాస్ చారి, లింగస్వామి, శంకర్ పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లాకు భారీగా ఎంపీ నిధులు : ఎంపీ నామ

## -ఖమ్మం మధిర పాలేరు నియోజకవర్గాలకు రూ. 2,10,60,000 మంజూరు

## -బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు వెల్లడి

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని స్థానిక పార్టీ ప్రజా ప్రతినిధులు రైతులు బడుగు బలహీన వర్గాలు ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు తాజాగా ఆయా ప్రాంతాల అభివృద్ధికి పెద్ద ఎత్తున ఎంపీ నిధులు మంజూరు చేశామని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీసీ రోడ్లు కల్వర్టులు స్కూళ్లు అంగన్వాడీ హెల్త్ సబ్ సెంటర్ల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎంపీ నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం మధిర పాలేరు నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్లు కల్వర్టుల నిర్మాణం కోసం తాజాగా రూ 2 కోట్ల10 లక్షల 60 వేల ఎంపీ నిధులు విడుదల చేశామని నామ నాగేశ్వరరావు వెల్లడించారు. రఘునాధపాలెం మండలం మల్లేపల్లి బాద్యా తండా హర్యాతండా మధిర మండలం కృష్ణాపురం నాగవరప్పాడు ఇల్లూరు ముదిగొండ మండలం పెద్దమండవ ఖానాపురం వల్లభి గోకినే పల్లి ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం అయ్యవారి గూడెం ఇనగాలి జమలాపురం కొత్తపాలెం నర్సింహా పురం భీమవరం బోనకల్లు మండలం గోవిందా పురం రావినూతల నారాయణ పురం పెద్దబీరవల్లి చింతకాని మండలం ఆనంతసాగర్ పాతర్లపాడు బొప్పారం నాగులవంచ నాగిలిగొండ నేలకొండపల్లి మండలం సదాశివపురం తిరుమలాయ పాలెం మండలం జల్లెపల్లి ఎర్రగడ్డ భద్రాద్రి కొత్తగూడెం బాబు క్యాంప్ జూలూరుపాడు మండలం పాపకొల్లు ( కొత్తూరు ) గ్రామాల్లో మంజూరైన ఎంపీ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ పనులకు త్వరలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తామని ఖమ్మం పార్లమెంట్ నియోజ కాభివృద్ధికి పెద్ద ఎత్తున ఎంపీ నిధులు ఖర్చు చేస్తున్నట్లు ఎంపీ నామ చెప్పారు. ప్రజా శ్రేయస్సే నా లక్ష్యం గ్రామాల పురోభివృద్ధి కి భారీగా ఎంపీ నిధులు ఖర్చు చేసినట్లు ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ కండువా కప్పుకోనున్న ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్

**అక్షితన్యూస్ ఘట్కేసర్ సోమవారం 19**

బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు అవిశ్వాసం ప్రవేశపెట్టలోపు కాంగ్రెస్ పార్టీలో చేరితే బాగుంటుందని ముల్లి పావని జంగయ్య యాదవ్ నిశ్చయించుకున్నారట మల్లిపెద్ది సుధీర్ రెడ్డి జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి తో సంప్రదింపులు చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాల ముగిసిన తర్వాత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు ఘట్కేసర్ మున్సిపల్ ప్రజలు గుసగుసలాడుతున్నారు ఇది ఎంతవరకు నిజమా అనేది మరి కొన్ని రోజులు వేచి చూడవలసిందే...



# ధైర్యానికి, దేశభక్తికి మారుపేరు, నవతరానికి స్ఫూర్తి చత్రపతి శివాజీ మహారాజ్....

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

సమాజంలో జరుగుతున్న అన్యాయాలని ఎదిరించిన చత్రపతి శివాజీ అడుగుజాడల్లో నేటి యువత నడవాలనీ పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ జనత నగర్ లోని శివాజి చౌక్ వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి సందర్భంగా భజరంగ్ దళ్ కమిటీ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సత్యం శ్రీరం గం హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ యువత ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో నడవాలని అన్నారు. హిందూ సమాజం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి శివాజీ మహారాజ్ అన్నారు. మొగల్ సామ్రాజ్య పతనం చేపట్టి మరాఠా సామ్రాజ్యాన్ని విస్తరింప చేసిన వీరుడు, యువతరం గుండెల్లో ఎప్ప



టికి పౌరుషాన్ని రగిలించిన దిక్సూచి ఛత్రపతి శివాజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ స్థానిక నిర్వాహకులు రాము, సాయి గౌడ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ గా సమీర్ అహ్మద్ ఖాన్



**చేర్యాల,ఫిబ్రవరి 19 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల నూతన తహసీల్దార్ గా సమీర్ అహ్మద్ ఖాన్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ తహసీల్దార్ గా విధులు నిర్వహించిన జోగినిపల్లి రాజేశ్వర్ రావు సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కు బదిలీ అయ్యారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో విధులు నిర్వహించిన సమీర్ ఖాన్ చేర్యాలకు బదిలీపై వచ్చారు.

# ఢిల్లీలో రైతులపై జరిగిన దాడికి మోడీ ప్రభుత్వం బాధ్యత వహించాలి

## కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు వెంటనే నెరవేర్చాలి.

## ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

**సూర్యాపేట:/ అక్షిత ప్రతినిధి:**

కనీస మద్దతు ధర చట్టం కోసం దేశ రాజధాని ఢిల్లీలో రైతులు చేస్తున్నఆందోళన పై కేంద్ర ప్రభుత్వం దారుణంగా అణిచివేయడం తగదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ%శీ% సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షకుల పొట్ట కొట్టివిధానాలకు పాల్పడుతుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్నబిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజలను విభజించి పాలిస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నకార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. మోడీఅనుసరిస్తున్న విధానాల మూలంగా దేశంలో తీవ్రమైన ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను కొల్లగొడుతూ బడా కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అక్రమంగాప్రజల సంపదను కట్టబెడుతున్నారని అన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు, భూస్వామ్యవిధానాలు,దొరల పాలనకు పాల్పడినందునతెలంగాణ రాష్ట్ర ప్రజలుబిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పారని అన్నారు. అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు మాసాల కాలంలో మూడు పథకాలు మాత్రమే అమలు చేసిందన్నారు. మిగతా హామీలన్నింటికీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని కోరారు.రుణమాఫీ వెంటనే అమలుచేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. రేషన్ షాపుల ద్వారా 16 రకాల నిత్యవసర వస్తువులను పంపిణీ చేసే విధంగాచర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై సెట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు అధ్యక్షతన జరిగినఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శిమల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏ క లక్ష్మి పాల్గొన్నారు.




# స్వశక్తితో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన మహావీరుడు చత్రపతి శివాజీ... వడ్డేపల్లి రాజేశ్వర్ రావు.

**కూకట్ పల్లి , అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్ శివాజీ నగర్ లో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి సందర్భంగా వీర్ శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన విగ్రహావిష్కరణ మహెూత్సవ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ నాయకులు బిజెపి నేత మల్క కొమురయ్య తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వడ్డేపల్లి మాట్లాడుతు తల్లి సంరక్షణలో బైరంఖాన్ శిక్షణలో రాటుదేలిన శివాజీ తన యుద్ధ తంత్రాలతో బీజపుర, గోల్కొండ సుల్తానులు, మొఘలులకు ముచ్చెమటలు పట్టించేవాడని కొనియాడారు.తన గురువు సమర్ధ రామదాసు,తల్లి జిజియాబాయి బోధనలతో హిందూ మత సంరక్షణకు కంకణం కట్టుకున్నాడని అన్నారు. స్వశక్తితో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర్ శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# దొంగ ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే పల్లా?





## -నైతిక విజయం నాదేనన్న కొమ్మూరి

## -చర్చకు సిద్ధమా మాజీ ఎమ్మెల్యే సవాల్

**చేర్యాల,ఫిబ్రవరి 19 అక్షిత ప్రతినిధి:**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నాపై పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లతో గెలిచినట్టు నిరూపిస్తా చర్చకు సిద్ధమా అని జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు.సోమవారం చేర్యాలలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొమ్మూరి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో సుమారు 18 వేల దొంగ ఓట్లతో గెలుపొంది నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తిరగడం సిగ్గుచేటు అన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లతో గెలిచినట్లు నిరూపిస్తా చర్చకు సిద్ధమని కొమ్మూరి ప్రతాపరెడ్డి సవాల్ విసిరాడు, నాకు పదవులు లేకున్నా ప్రజల కొరకు నిరంతర సేవ చేస్తూ నియోజకవర్గానికి అన్ని రకాలుగా నిధులు తెచ్చి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్ ఆడెపు నరేందర్

పది సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీలో ఉన్న తన కుటుంబంపై అక్రమ కేసులు, బెదిరింపులు రావడంతో టిఆర్ఎస్ పార్టీ చేరడం కౌన్సిలర్ నరేందర్ జరిగిందని తెలిపారు.సోమవారం మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం సమక్షంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య తన కుమారులు చేర్యాల మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ ఆడేపు నరేందర్, ఆడెపు మహేష్ మరియు మాజీ గ్రంథాలయం చైర్మన్ నాగుల వెంకటేశం తో పాటు సుమారు 200 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నరేందర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ లో చేరినప్పటి నుండి నా కుటుంబానికి సరి అయిన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా కూడా పార్టీ ఆదేశాలను అనుసరిస్తూ అప్పటి ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వార్డు ప్రజలకు సేవలందిస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిన కూడా పార్టీలో గుర్తింపు లేదన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, జనగామ యూత్ అధ్యక్షులు బనుక శివరాజ్, పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవి, పి ఏసిఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, నాయకులు పి ఆగంరెడ్డి, దాసరి శ్రీకాంత్, కాటం మల్లేశం, మంజ మల్లేశం,ముత్యాల యాదగిరి, రంగు శంకర్ గౌడ్, వెలుగల రఘువీర్, సానాది భాస్కర్, మరియు కొమురవెల్లి ఆలయ డైరెక్టర్స్, కర్క సంతోష్ రెడ్డి, భూమిని బాలరాజు, గద్దల మహేందర్,తదితర మండల నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# మేడారంలో పారిశుద్ధ్య నిర్వహణకు తరలి వెళ్లిన బల్దియా సిబ్బంది



**వరంగల్ ,అక్షిత బ్యూరో:**

మేడారం మహా జాతర సందర్భం గా పారిశుద్ధ్య సేవల నిర్వహణ కు బల్దియా కు చెందిన పారిశుద్ధ్య సిబ్బంది సోమవారం బస్సుల్లో తరలివెళ్లారు. ఈ సందర్భం గా సిబ్బంది కోసం ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన బస్సులను నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం ప్రధాన కార్యాలయ ఆరణలో జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ మేడారం మహా జాతర సందర్భంగా జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం పారిశుద్ధ్య సేవలు అందించడానికి బల్దియా నుండి సిబ్బందిని పంపించడం ఆనవాయితీ గా వస్తుందని, ప్రజారోగ్య విభాగం నుంచి 550 మంది పారిశుద్ధ్య కార్మికులు, 30 మంది జవాన్లు,6 శానిటరీ ఇన్స్పెక్టర్లు. 2 శానిటరీ సూపర్వైజర్లు, చెత్త సేకరణ కోసం 30 స్వచ్ఛ ఆటోలు, మూడు ట్రాక్టర్లు, 1 టిప్పర్, ఒక డోజర్, అర్బన్ మలేరియా నుంచి ఒక హెల్త్ ఇన్స్పెక్టర్,5 గురు హెల్త్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ విభాగం నుండి ఈ ఈ, డీ ఈలు, ఏ ఈలు వెళ్లనున్నారు. పారిశుద్ధ్య సేవలు, తాగునీటి సరఫరా పర్యవేక్షణ కోసం వింగ్ అధికారులు 5 రోజుల పాటు అక్కడే అందుబాటు లో ఉంటారని, బల్దియా నుంచి వెళ్లే ఉద్యోగులు,సిబ్బంది కోసం మేడారంలో ప్రత్యేకంగా వసతి, భోజనం అందించేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని,అందుకు సంబందించిన వంట సామాగ్రిని ఇక్కడి నుండే పంపిస్తున్నట్లు మేయర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ సి ఎంహెచ్ ఓ డా. రాజేష్ సానిటరీ సూపర్వైజర్లు సాంబయ్య, నరేందర్, భాస్కర్ తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్లు జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# మూడు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రతిభ చాటిన యువతి....

## ప్రస్తుతం సివిల్ ఎస్ఐ గా ట్రైనింగ్ లో....

## కానిస్టేబుల్ గా, గ్రూపు ఫోర్త్ ఫలితాలలో జూనియర్ అసిస్టెంట్ గా.....





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వ ఉద్యోగాలకు విపరీతమైన పోటీ ఉన్న ఈ రోజుల్లో ఒక ఉద్యోగం సాధించాలంటే ఎంతో కష్టపడాలి..!. అలాంటిది.. ఉమ్మడి వరంగల్ , జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన కందుకూరి సోనీ గౌడ్..ఒకటి కాదు..రెండు కాదు.. ఏకంగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైశభాష్అనిపించుకున్నారు.. గ్రామానికి చెందిన కందుకూరి బుచ్చమ్మ- శంకరయ్య దంపతుల చిన్న కుమార్తె సోనీ గౌడ్. నిరుపేద కుటుంబంలో పుట్టి ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు తన సొంత గ్రామమైన కొన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నారు. పై చదువుల కోసం జిల్లా కేంద్రమైన జనగామలో ఇంటర్మీడియట్, డిగ్రీ, బీఈడీ, పూర్తి చేశారు. అనంతరం పై చదువుల కోసం వరంగల్ జిల్లా కేంద్రంలోని హనుమకొండ లో ఓ ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ జీనియస్ ( సీఈఓ రాము)ఎస్ ఐ, కోచింగ్ సెంటర్లో, 2022, 2023 సంవత్సరంలో కోచింగ్ తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం కష్టపడి చదివారు. పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. అనంతరం సివిల్ ఎస్సై సాధించారు.ఆ రెండింటిలో ఎస్సై పోస్టు ఎంచుకున్నారు. ..ఇటీవల ప్రకటించిన గ్రూప్-4 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యారు.



కందుకూరి సోనీ గౌడ్. ప్రస్తుతం సివిల్ పోలీసు సబ్ ఇన్స్పెక్టర్.. హైదరాబాదులోని రాజేంద్రనగర్ శిక్షణలో ఉన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుత ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క, సారక్క , జాతరలో డ్యూటీ చేస్తున్నట్లు తెలిపారు. మూడు, ఉద్యోగాలు సాధించిన కందుకూరి సోనీ గౌడ్ ను ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు, గ్రామస్థులతో పాటు, జిల్లా, మండల, గ్రామ, గీత కార్మిక నాయకులు, పలువురు గ్రామస్తులు అభినంది....

# తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటీ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ వాల్ క్యాలెండర్ టేబుల్ క్యాలెండర్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్ అధ్యక్షతన రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వారి స్వగృహం ఖమ్మం నందు ఆవిష్కరించారు.రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాలోత్ శివ నాయక్ వారి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్య మంగ్యా నాయక్ ప్రధాన కార్యదర్శి బాణోత్ పాపాలాల్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాలోత్ భద్రు గంగావత్ భాస్కర్ రాష్ట్ర నాయకులు లింగ నాయక్ కిషన్ రాథోడ్ శ్యామ్ లాల్ జిల్లా నాయకులు నాగేశ్వరరావు రమేష్ సీతారాం మండల అధ్యక్షులు వీరు కామేపల్లి మండల అధ్యక్షులు రమేష్ బయ్యారం మండల అధ్యక్షులు భావుసింగ్ మండల నాయకులు రమేష్, కుటుంబరావు సుమన్ లక్ పతి సీనియర్ ఉపాధ్యాయులు శ్రీను ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రభుత్వం - ప్రజలకు మధ్య వారధిలు పత్రికలే

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## - అక్షిత జాతీయ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరణ

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



ప్రభుత్వానికి ప్రకలకి మధ్య వారధిగా పత్రికలు పని చేయలన్, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో వాటి పాత్ర కీలకమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ మాతంగి దాస్ అధ్వర్యంలో వెలువడుతున్న "అక్షిత జాతీయ" తెలుగు దినపత్రిక వార్షిక క్యాలెండర్ ను సోమవారం తన క్యాంప్ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. పత్రికల్లో పని చేసే జర్నలిస్టులు ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడంలో కీలక పాత్ర వహించాలన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ విశ్వసనీయతకు మారుపేరుగా అక్షిత జాతీయ దిన పత్రిక నిలిచిందన్నారు. పత్రికలో ప్రచురిస్తున్న అవినీతి వార్తల పై వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నామన్నారు. అదే విధంగా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మధ్య వారధిగా పత్రిక నిలవడం అభినందించ దగ్గ విషయమన్నారు. రాబోయే రోజుల్లో ఈ పత్రిక ద్వారా ప్రజలకు మరింత మేలు జరుగుతుందని కోరుకుంటున్నామన్నారు. నిర్భయంగా వార్తలను అందిస్తున్న యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. నిజమైన వార్తలను అందిస్తూ అక్షిత జాతీయ దినపత్రిక ప్రజలకు బలం, బలగంగా మారిందన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో ముత్యాల రమేష్, నీర్నెముల గ్రామ మాజీ వార్డు మెంబెర్ నోముల ప్రవీణ్ కుమార్ , కాంగ్రెస్ యూత్ నాయకులు ఏటెల్లి పరమేష్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం నీరునేముల గ్రామంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని శ్రీ చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఆయన ప్రతిమకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి వారు మాట్లాడుతూ పశ్చిమ భారతదేశనా మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొగలులను ఎదిరించి తన రాజ్యాన్ని నెలకొల్పాడు తన జీవితాంతం ప్రజా శ్రేయస్సుకై ఎన్నో గొప్ప నిర్ణయాలు తీసుకొని అందరివాడు అయ్యాడు అని వారన్నారు అదేవిధంగా మరాఠా సామ్రాజ్య స్థాపకుడిలో ఛత్రపతి శివాజీ అగ్రకన్యుడు అని వారన్నారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు భక్తిని ఉపేందర్ కడారి ఉపేందర్, సామాజిక కార్యకర్త నోముల యాదగిరి , శశీధర్ , బి సందీప్ రెడ్డి , మసుకు వినయ్ , అవుల నాగరాజు. , వేముల మహేష్, నమనంది నరేష్, మస్కు అజయ్, పాల్గొన్నారు.

# ఆర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలి...కలెక్టర్ హరి చందన





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఆర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి వారి సమస్యలపై ఆర్జిలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్జీదారులు సమర్పించిన ఆర్జీల పై జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులను తన వద్దకు పిలిపించుకొని వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొన్నారు. అలాగే మరి కొన్ని ఆర్జిల పరిష్కారానికి పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా అధికారులు హాజరై ప్రజలవద్దనుండి ఆర్జీలను స్వీకరించారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి దేవాలయం 21వ వార్షికోత్సవం





**కోదాడ అక్షిత ప్రతినిధి**



కోదాడ పట్టణంలో హుజూర్నగర్ రోడ్డు ఫ్లైఓవర్ సమీపంలో గల ప్రసిద్ధిగాంచిన అయ్యప్ప స్వామి దేవాలయం 21వ వార్షికోత్సవాన్ని గుడి కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు స్వామివారికి ఉదయాన్నే అభిషేకాలు వివిధ రకాల పూలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు శబరిమలైలో జరిగే విధంగా స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని దేవాలయం నుండి ఊరేగింపుగా రామ్మూర్తి నగర్ లో గల బావి వద్ద స్నానాలు చేయించి ఆరట్టు ఉత్సవం ను ఘనంగా నిర్వహించారు అదేవిధంగా విఘ్నేశ్వరునికి సుబ్రహ్మణ్యస్వామికి మాలిక పురత్తర అయ్యప్ప స్వామికి అష్టాదశ కలిశాభిషేకం వేద పండితులచే ఘనంగా నిర్వహించారు వార్షికోత్సవంలో అన్నదాతలుగా కందిబండ మోహన్ రావు రావెళ్ల కృష్ణారావు ఏర్పాటు చేయగా ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని గుడి ప్రధాన కార్యదర్శి చల్లా రామ్మూర్తి ప్రారంభించారు పెరుగు పూలు దాతలుగా అమృత రెడ్డి, గడ్డం వెంకట సూర్య రెడ్డి ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి చెల్లా రామ్మూర్తి కొక్కు లక్ష్మీనారాయణ దంతాల నాగయ్య, కోట రామ నర్సింహారావు ,సురభి నరసయ్య, ఈదులాపురం శ్రీనివాసరావు ,పైడిమర్రి వెంకటనారాయణ ,ఓరుగంటి శ్రీనివాసరావు గజ్జి సోమేశ్వరరావు సటు నాగేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా గుడి వార్షికోత్సవానికి సహాయ సహకారాలు అందించిన భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు ఆలయ కమిటీ వారు తెలిపారు ఆలయ అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

